RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 158 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శనివారం,డిసెంబర్,13,2025 | పేజీలు : 8 వెల : రూ.4/-
MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 158 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Saturday,December,13,2025 | PAGES : 8 RS : 4 /-



పౌరసత్వానికి ముందే ఓటరుగా సోనియా

## దరఖాస్తు

**కేసులో బలమైన ఆధారాలను సమర్పిస్తారా?**

న్యూఢిల్లీ, డిసెంబర్12 : ఓటర్ల జాబితాలో పేరు చేర్పుపై సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి మంగళవారం ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే దీనికి సంబంధిం చి ఆధారాలు బయటపడాల్సి ఉంది. అప్పుడే ఆమెపై వచ్చిన ఆరోపణలు రుజువు కాగలవు. బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మాత్రం సరికాదు. 1983లో భారత పౌరసత్వం రావడానికి మూడేళు ముందుగానే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారన్న ఆరోపణపై దర్యాప్తునకు తిరస్కరిస్తూ మెజిస్ట్రేట్ గతంలో ఆదేశాలు ఇచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు తాజాగా నోటీసులు జారీ చేసింది.



దేశంలో రెండుదశల్లో

## జన కుల గణన

- రూ.11,718 కోట్లను కేటాయించిన కేంద్రం
- డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం
- పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు
- బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు
- పీఎం కిసాన్ సమ్మాన్ యోజన..రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు
- పిఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం
- నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్
- ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు
- రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీక
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు..వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ, డిసెంబర్12 : చారిత్రాత్మక జనగణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రివర్గం ఏకంగా రూ.11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదించింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనగణలో కులగణను చేర్చడంతో పాటు రెండు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు.



కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్

## కన్నుమూత

**- మహారాష్ట్రలోని లాతూర్‌లో 90 ఏళ్ల వయసులో మృతి**

**- శివరాజ్ పాటిల్ మృతికి మోడీ, ఖర్గే సంతాపం**

ఢిల్లీ,:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్ శివరాజ్ పాటిల్ (90) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, మహారాష్ట్రలోని లాతూర్‌లో శుక్రవారం తుదిశ్వాస విడిచారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో కీలక పదవులను అలంకరి ంచిన శివరాజ్ పాటిల్, దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు.





## కవితకు గులాబీ టార్గెట్..!

మెదక్,తెలంగాణ దిశ :కారు వర్సెస్ కవిత ఫైట్ ఎటు వెళ్తోంది? జాగృతి టార్గెట్ బీఆర్ఎస్సేనా? ఇక బీఆర్ఎస్‌కూ జాగృతే టార్గెట్‌గా మారిందా..?నాన్న దేవుడు. అన్నతో నో ఇష్యూస్.. హరీష్ తోనే అసలు సమస్య అంటూ మొదట్లో ప్రకటన చేసింది. ఆ తర్వాత కొద్దిరోజులు సైలెంట్ గా ఉన్న కవిత ప్పుడు జనం బాటలో తన గేర్ మార్చేస్తుంది. రోజురోజుకూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, మాజీ మంత్రులను టార్గెట్ చేస్తూ హీట్ పుటిస్తోంది. జాగృతి జనం బాట కార్యక్ర మంలో భాగంగా జిల్లాల పర్యటన చేస్తున్న కవిత.. ఎక్కడికి వెళ్లినా పదేళ్ల బీఆర్ఎస్ పాలన మొత్తం అవినీ తిమయం, అసలు అభివృద్ధి ఏం జరిగింది అనేలా మాట్లాడుతూ వస్తున్నారు.మొన్నటి వరకు సుతిమెత్తం గా, సున్నితంగా విమర్శిస్తూ వచ్చిన కవిత..ఇప్పుడు ఏకంగా ఒక్కో ఎమ్మెల్యేను, మాజీమంత్రిని పర్సనల్ గా టార్గెట్ చేస్తూ అవినీతి ఆరోపణలు.. కబ్జాలు అంటూ దుమ్మెత్తిపోస్తున్నారు. చివరకు కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్న నియోజకవర్గానికి వెళ్లి కూడా బీఆర్ఎస్ లీడర్లను టార్గెట్ చేస్తుండటం చర్చకు దారితీస్తోంది. ఇదంతా గమనించిన గులాబీ లీడర్లు..కవిత బీఆర్ఎస్ నే టార్గెట్ చేస్తుందని తమపై చేస్తున్న వ్యాఖ్యలకు సైలెంట్ గా ఉంటే ఇంకా వీక్ అయిపోతామనే నిర్ణయానికి వచ్చారట...!




సిట్ ముందు లొంగిపోయిన

## ప్రభాకర్ రావు

**ఫోన్ ట్యాపింగ్, హార్డ్ డిస్కుల ధ్వంసంపై విచారణ...**

హైదరాబాద్,తెలంగాణ దిశ : ఫోన్ ట్యాపింగ్ కేసులోఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదే శాలతో శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు అధికారి ఏసీపీ వెంకటగిరి ముందు ప్రభాక ర్‌రావు సరెండర్ అయ్యారు. ఈ కేసుకు స ంబంధించి ఇప్పటికే ప్రభాకర్ రావు ను సిట్ అధికారులు ఆరు సార్లు వి చారణ జరిపిన విష యం తెలిసిందే. అయితే సిట్ విచారణకు ప్రభాకర్ సహకరించ కపోవడంతో కస్టోడియల్ విచార ణకు ఇవ్వాలని సుప్రీంకోర్టు ను ప్రభుత్వం ఆశ్రయి ంచింది. దీంతోప్రభాకర్ రావు కస్టో డియల్ విచారణకు సుప్రీం ధర్మాస నంఅనుమతి ఇచ్చింది.ఉన్నత న్యా యస్థాన ం ఆదేశాల మేరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్ ముందు సరెండర్ అయ్యారు.





# సొంత గడ్డపైనే ఈటలకు ఘోర పరాభవం

- కమలాపూర్ మండలంలో ఓడిన ఈటల అభ్యర్థులు
- 21 స్థానాల్లో సొంతంగా అభ్యర్థులను నిలబెట్టినా 3 స్థానాలకే పరిమితమైన ఈటల
- ఊరూరా ప్రచారం చేసినా ఫలితం శూన్యం - ఈటలకు మద్దతివ్వని జనం
- కమలాపూర్ మండలంలో సత్తా చాటిన బండి సంజయ్
- ప్రచారం చేయకుండానే 3 స్థానాలను గెలిపించుకున్న బండి సంజయ్
- మరో ఇద్దరు గెలిచిన అభ్యర్థులు రేపు బీజేపీలోకి వచ్చేందుకు మంతనాలు
- కమలాపూర్ లో బీజేపీ బలం 4కు చేరే అవకాశం..



**హుజురాబాద్, డిసెంబర్ 12, (తెలంగాణ దిశ) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు ఘోర పరాభవం ఎదురైంది. తాను పుట్టిన పెరిగిన కమలాపూర్ మండలంలో 23 గ్రామ పంచాయతీలకు గాను 20 గ్రామాల్లో ఈటల బలపర్చిన అభ్యర్థులను బరిలో నిలబెడితే ... అందులో ఏకంగా 17 చోట్ల ఓడిపోయారు. కేవలం 3స్థానాల్లోనే విజయం సాధించారు. “హుజూరాబాద్ గడ్డ ... నా అడ్డా...కమలాపూర్ నన్ను కన్న గడ్డ. నేను నిలబెట్టిన అభ్యర్థులే గెలుస్తారంటూ “ ఈటల పదేపదే చెప్పినా, బీజేపీ బలపర్చిన అభ్యర్థులు పోటీ చేసిన చోట సైతం తన అనుచరులను బరిలో దింపిన ఫలితం లేకుండా పోయింది. కమలాపూర్ మండలంలో మెజారిటీ స్థానాలను సాధించి బీజేపీకి తన సత్తా ఏందో చూపాలని భావించిన ఈటల... 20 స్థానాల్లో సొంతంగా సర్పంచ్ అభ్యర్థులను నిలబెట్టడమే కాకుండా వారికి అన్ని విధాలా ఆర్థిక సహకారం అందించారు. అంతేగాకుండా ఆయా అభ్యర్థుల పక్షాన గ్రామ గ్రామాన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వాస్తవానికి రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ తోపాటు బీఆర్ఎస్, బీజేపీ అగ్ర నేతలు ఎవరూ పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం నిర్వహించలేదు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం కమాలాపూర్ సహా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక్కరోజు కూడా ప్రచారం నిర్వహించలేదు. పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా ఎన్నికలు నిర్వహిస్తుండటంతో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడం అనవసరమని వారంతా భావించారు. కానీ ఈటల రాజేందర్ మాత్రం తన అభ్యర్థులందరినీ గెలిపించుకుని.... కమాలాపూర్ మండలం సహా హుజూరాబాద్ నియోజకవర్గంలో తన హవానే తప్ప బీజేపీ ప్రభావం లేదని నిరూపించాలని అనుకున్నారు. అందులో భాగంగా ఒకవైపు పార్లమెంట్ సమావేశాలు ఉన్నప్పటికీ... పక్కనపెట్టి కమలాపూర్ మండలంలో గ్రామ గ్రామానికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే బీజేపీ బలపర్చిన అభ్యర్థులకు మద్దతిచ్చే వాళ్లకు ఫోన్లు చేసి తను నిలబెట్టిన వాళ్లకే మద్దతివ్వాలని ఒత్తిడి తెచ్చారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఇబ్బందుల్లో పడతారని సంకేతాలు పంపారు.

ఇక కమలాపూర్ మండల కేంద్రంలోనైతే ఈటల రాజేందర్ తన అభ్యర్థి సతీష్ ను గెలిపించుకునేందుకు చేయని ప్రయత్నం లేదు. సతీష్ ఆర్థికంగా బలహీనమైన వ్యక్తి కావడంతో... అన్నీ తానై ముందుకు నడిపించారు. అయినా ఎదురీత తప్పదని తేలడంతో ఈటల రాజేందర్ సోదరుడు భద్రయ్య రాత్రికి రాత్రే బీఆర్ఎస్ కు చెందిన 8 మంది ముఖ్య నేతలతో మంతనాలు జరిపి సతీష్ కు మద్దతిచ్చేలా చక్రం తిప్పారు. మరోవైపు ఈటల సైతం కమలాపూర్ మండల కేంద్రంలోని మహిళా సంఘాల గ్రూపులకు ఫోన్లు చేసి కమలాపూర్ లో సతీష్ ను గెలిపించకుండా తాను మళ్లీ అక్కడ అడుగు పెట్టే పరిస్థితి ఉండదంటూ సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించారు. కమలాపూర్ మండలంలోని మరో మేజర్ గ్రామ పంచాయతీ అయిన ఉప్పల్ లోనూ ఈటల రాజేందర్ అభ్యర్థి ఓడిపోయారు. ఎన్నికల్లో గెలుపు విశ్వ ప్రయత్నాలు చేసినా, ఆఖరికి సెంటిమెంట్ అస్త్రం ఉపయోగించినా ఫలితం దక్కకపోవడంతో ఈటల రాజేందర్ శిబిరం డీలా పడిపోయింది. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా నిన్న ఢిల్లీ వెళ్లిన ఈటల రాజేందర్ పంచాయతీ ఫలితాల సమాచారం తెలుసుకుని తీవ్ర నిరాశకు గురైనట్లు సమాచారం. మరో వైపు ఈ మండలంలో 8 గ్రామాల్లోనే బీజేపీ బలపర్చిన అభ్యర్థులు పోటీ చేశారు.

వీరందరికి బీజేపీ జిల్లా, పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ మద్దతు ప్రకటించడంతోపాటు వారి గెలుపుకు అవసరమైన సహాయ సహకారాలు అందించారు. టెలికాన్ఫరెన్స్ నిర్వహించి గెలుపు కోసం అనుసరిం చాల్సిన వ్యూహాన్ని వివరించారు. ఈ 8 స్థానాల్లోనూ బీజేపీ బలపర్చిన అభ్యర్థులకు ధీటుగా ఈటల రాజేందర్ తన అభ్యర్థులను బరిలో దింపారు. అయినప్పటికీ 2 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. మాదన్నపేట బండి సంజయ్ బలపర్చిన అభ్యర్థి కేవలం 16 ఓట్లతో తేడాతో ఇండిపెండెంట్ అభ్యర్థి చేతిలో ఓడిపోవడం గమనార్హం. మరో విషయం ఏమిటంటే.... ఈ మండలంలో గెలిచిన మరో ఇద్దరు అభ్యర్థులు బీజేపీలోకి వచ్చేందుకు పార్టీ జిల్లా నాయకత్వంతో మంతనాలు జరుపుతున్నారు. వీరి చేరితే ఈ సంఖ్య నాలుగుకు పెరిగే అవకాశం ఉంది.

## బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

### - బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 12 తెలంగాణ దిశ) :** భువనగిరి నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను గెలిపించాలని పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు కెసిఆర్ గులాబీ జెండానే అండ అని అన్నారు. 2014 తరువాతనే గ్రామాల రూపురేఖలు మారాయని గుర్తు చేశారు. తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత కేసిఆర్ దేనన్నారు. గతంలో మంచినీళ్ల కోసం పడిన కష్టాలు మరిచి పోతామా అని ప్రశ్నించారు. ఒక్కొక్కటిగా గత పదేళ్లలో ఎంతో అభివృద్ధి సాధించుకున్నామన్నారు. కెసిఆర్ ముందు చూపుతోనే గ్రామాల్లో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని అన్నారు. మొదటి నుంచి రైతులు పెన్షన్ దారులు, మహిళలు కెసిఆర్ కు అండదండగా నిలిచారని అన్నారు. అందుకే కాంగ్రెస్ మాయ మాటలతో రైతులతో పాటు పెన్షన్ దారులను దూరం చేసుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యంగానే హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ రెండేళ్లలో గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధికి ఎలాంటి పనులు చేపట్టలేదన్నారు. పెన్షన్లు పెంచలేదని, ఆడపిల్లల పెళ్లిళ్లకు తులం బంగారం ఇవ్వలేదని విమర్శించారు. యువతకు స్కూటీలు, మహిళలకు రూ. 2500 సాయం పథకాలను అటకెక్కించారని విమర్శించారు. వడ్లకు బోనస్ పెద్ద బోగస్ అయిందని,వాళ్ళిచ్చిన ఇందిరమ్మ ఇండ్ల కూడా పెద్ద మోసమేనని ఆయన అన్నారు.ఆ ఇండ్లు పూర్తి చేయాలంటే కూడా అప్పులు చేయక తప్పదన్నారు. కాంగ్రెస్ వాళ్ళని నమ్ముకుంటే రోడ్డున పడడం తప్ప ఒరిగేది ఏమీ లేదన్నారు. బిఆర్ఎస్ హయాంలో మొదలైన అభివృద్ధి పనులు ఆపడం తప్ప కొత్తగా వాళ్లు చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పాలన అంటే అమావాస్య పీడకళలాగా వచ్చి పోయేదేనన్నారు. మళ్లీ రెండేళ్లలో మనమే అధికారంలోకి వస్తామని చెప్పారు. మరో 20 ఏండ్లు తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీయే అధికారంలో ఉంటుందన్నారు. కెసిఆర్ అండతో.. గులాబీ నీడలో ప్రశాంత వాతావరణంలో మళ్లీ అభివృద్ధి కొనసాగించు కుందామన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలుగా ఏ ఒక్కరికి భయపడే ప్రసక్తే లేదన్నారు. ధైర్యంగా నిలబడి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించు కుందామన్నారు. ఈ ఎన్నికల్లో మోసపూరిత కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ నోముల పరమేష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లమస రమేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు చందుపట్ల రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ బింగి జంగయ్య, జిల్లా నాయకులు కుతాడి సురేష్, వల్లిపు విజయ్, హరీశ్, మోతే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి పునాది ఓటు విలువను పరిరక్షించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం

### - ఓటు చోర్, గద్ది చోడ్ - మహా ర్యాలీకి ఢిల్లీ బయలు దేరిన మహిళా కాంగ్రెస్ నేతలు

### - మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 12, (తెలంగాణ దిశ) :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో డిసెంబర్ 14న నిర్వహించ తలపెట్టిన ఓటు చోర్, గద్ది చోడ్ – మహా ర్యాలీకి హాజరయ్యేందుకు మహిళా కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నేతలు శుక్రవారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మహిళా కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి అనంతలక్ష్మితో కలసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా రాజనోళ్ల లక్ష్మీ మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్కలంబ, రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు ఆదేశాల మేరకు న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరగనున్న మహా ర్యాలీకి తరలి వెళ్తున్నట్టు తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఓటు పవిత్రమని అన్నారు. ఓటును దుర్వినియోగం చేసే ఏ చర్యనైనా ప్రజలు ప్రశ్నించే హక్కు ఉందని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలంటే ఎటువంటి ఒత్తిళ్లు, అక్రమాలు, కొనుగోలు ప్రయత్నాలు చోటు చేసుకోకూడదని స్పష్టం చేశారు. ఓటు చోరీ ద్వారా అధికారంలో ఉన్నవారు ప్రజల నమ్మకాన్ని కోల్పోతే వారు పదవిలో కొన సాగే నైతిక హక్కు ఉండదన్నారు. ఎన్నికల సంస్కరణలు, పారదర్శకత, ప్రజా హక్కుల రక్షణ కోసమే ఓటు చోర్, గద్ది చోడ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. ప్రజాస్వామ్యానికి పునాది ప్రజల ఓటు అని, ఆ ఓటు విలువను పరిరక్షించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా నాయకురాళ్లు మునిశ్వరి, కర్ర బాలమణి, జాజాల అర్చన, నారాయణమ్మ, శోభ, సుజాత, ఫాతిమా, ఈగ శ్వేత, చింత విజయలక్ష్మి, రమాదేవి, కృష్ణవేణి, భారతమ్మ, జోజమ్మ, జ్యోతి, విజయలక్ష్మి, రేణుక, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### - తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12, (తెలంగాణ దిశ) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియను చాలా జాగ్రత్తగా చేయాలని ఎఆర్ఓ, ఈఆర్ఓలకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కు విచ్చేసిన ప్రధాన ఎన్నికల అధికారిని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో డిప్యూటి సిఈఓ హుస్సేన్, ఐటి సెక్షన్ అధికారి చిరంజీవులుతో కలిసి ప్రధాన ఎన్నికల అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మ్యాపింగ్ ప్రక్రియ 15 శాతం మాత్రమే అయిందని, చాలా వెనుకబడి ఉందని అన్నారు. రెండు వారాలలో 30 శాతం పూర్తి చేసి మెరుగు పరచాలన్నారు. ఎఈఆర్ఓలు పూర్తి బాధ్యత తీసుకొని బిఎల్ఓలకు రోజువారి లక్ష్యాలను ఇచ్చి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బిఎల్ఓలతో ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన చేయడంతోపాటు ఫోటోలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ మ్యాపింగ్ ప్రక్రియలో క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సూచించారు. అదే విధంగా ఈ ప్రక్రియను పకడ్బందీగా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వెబ్‌సైట్‌లో సెర్చ్ ఆప్షన్ ద్వారా హౌస్ నంబర్, పేరు, ఎపిక్ నంబర్ ద్వారా సెర్చ్ చేసే ఆప్షన్ తో మ్యాపింగ్ కొంత సులువు అయిందన్నారు. అవసరమైన చోట అదనపు సిబ్బందిని, కంప్యూటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక నియోజకవర్గం నుండి ఈఆర్ఓలతో మ్యాపింగ్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో, ఇందులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ విధమైన సహాయ సలహాలకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం అందుబాటులో ఉంటుందని అన్నారు.



## చక్రిపురం-16వ డివిజన్ పేరును మార్చాలి

### - నాగార్జున నగర్ కాలనీ సంక్షేమ సంఘం వినతి




**కాప్రా, డిసెంబర్ 12, (తెలంగాణ దిశ) :** చక్రిపురం%–%16వ డివిజన్ గా ముసాయిదా చేసిన నూతన జిహెచ్ఎంసి డివిజన్‌కు ‘కుషాయిగూడ%–%16’ అని పేరు మార్చాలని నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పునర్విభజన ప్రక్రియలో భాగంగా ప్రస్తుత చర్లపల్లి–3 డివిజన్‌ను రెండుగా విభజించి కొత్త డివిజన్‌కు చక్రిపురం–16 అని ప్రతిపాదించడంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. శతాబ్దం చరిత్ర కలిగిన కుషాయిగూడ పేరుకు ప్రాంతీయ గుర్తింపు, సాంప్రదాయాల ప్రతీకగా ఉన్న నేపథ్యాన్ని అసోసియేషన్ నేతలు వివరించారు. రెండు దశాబ్దాల క్రితం ఏర్పడిన చక్రిపురం కాలనీ పేరుతో డివిజన్‌ను నామకరణం చేయడం సముచితం కాదని అభిప్రాయపడ్డారు. శుక్రవారం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు యావపురం రవి, ప్రధాన కార్యదర్శి మొగిలి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ అధికారి తుల్జాసింగ్ కు వినతిపత్రం అందజేశారు. డివిజన్‌కు కుషాయిగూడ–16 అనే పేరునే నిర్ణయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు ఎం మహేందర్ గౌడ్, సహాయ కోశాధికారి సాయి, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### - టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో మేడ్చల్ కలెక్టర్ కు వినతి




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12, (తెలంగాణ దిశ) :** మేడ్చల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కు టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా టీడబ్ల్యూజెఎఫ్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కట్టెల మల్లేష్, గడ్డమీది అశోక్ లు మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదని, వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యంతో బాధపడుతున్నారని, వారికి వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. వయస్సు పైబడిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలన్నారు. విద్యాశాఖ అధికారులు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య అందించాలని తెలిపారు. చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా చిన్న పత్రికలను ఎమ్ ప్యానల్ మెంట్లో చేసి వ్యాపార ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వారు కోరారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ సౌకర్యాలు కల్పించాలని వివరించారు. జిల్లాల్లో మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పందించి మా పరిధిలో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మిగతా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జగదీశ్వర్ గుప్తా,టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కావలి మోహన్, సహాయ కార్యదర్శి పి. శంకర్, చిన్న బాబు, రహీం ఖాద్రి, రమేష్, కొండల్ రెడ్డి, పర్వీజ్ అహ్మద్, డి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## రొమాన్స్ కల్చర్...!

ప్రేమ ఎప్పుడు, ఎక్కడ మొదలవుతుందో ఎవరు చెప్పలేరు కరెక్టే. కానీ పెళ్లి తర్వాత కూడా ప్రేమలు పుడుతున్నాయంటూ రీసెంట్ స్టడీ తెలిపింది. అదీ కూడా ఎక్కడో కాదు.. ఆఫీస్‌లే అడ్డాగా మారుతున్నాయంటూ షాకింగ్ విషయాలు వెల్లడించింది.ప్రస్తుతం మార్కెట్‌లో రొమాంటిక్ రిలేషన్‌షిప్స్ అందుబాటులో ఉంటున్నాయి. మార్కెట్?లో ఉన్నాయంటే ఇవేమి కొనుక్కునేవి కాదు. కానీ మార్కెట్‌లో దొరికే వస్తువుల్లా మారిపోయాయి రిలేషన్?షిప్స్. ముఖ్యంగా జెన్ జి కిడ్స్ ఈ రిలేషన్ షిప్స్ ట్రెండ్స్‌ని బాగా ఫాలో అవుతున్నారు. ప్రతి వ్యక్తితోనూ వారికున్న రిలేషన్‌కి విచిత్రమైన పేర్లు పెట్టేసి ట్రెండ్ చేస్తున్నారు. తాజాగా జరిగిన సర్వే ప్రకారం.. ఆఫీసులో పనితో పాటు.. ఉద్యోగులు ప్రేమలో కూడా పడుతున్నారని.. దానికి కూడా కొన్ని కారణాలు ఉన్నాయని తెలిపింది. ఇంతకీ ఆ సర్వే ఏంటి? దానిలోని షాకింగ్ విషయాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. రిలేషన్? షిప్స్? అనేవి రోజు రోజుకి కొత్త రంగు పులుముకుంటున్నాయి. ఈ రంగుల ప్రపంచం కోసం స్కూల్, కాలేజీ రోజులకే వెళ్లక్కర్లేదు. ఆఫీసులకు కూడా వెళ్లొచ్చు. ఇది మేము చెప్పేది కాదు.. ఈ అంశంపై నిర్వహించిన అనేక పరిశోధనలు చెప్తున్నాయి. పెళ్లికానీ వారితో పాటు.. వివాహితులు కూడా ఆఫీసుల్లోని తమ సహోద్యోగులతో ప్రేమ వ్యవహారాలు నడిపిస్తున్నారని తేలింది. ఇక్కడ గుర్తించాల్సిన మరో విషయం ఏమిటంటే.. గతంలో ఇతర దేశాల్లో ఈ కల్చర్ ఉండేదని.. ఇప్పుడు ఇండియాలో కూడా ఇది సాధారణంగా మారిపోయిందని తేల్చింది. ఈ సెన్సిటివ్ అంశంపై ఫోర్బ్స్ అడ్వైజర్ 2023-24కు గానూ ఓ సర్వే నిర్వహించింది. దీనిలో భాగంగా వారు 100 మంది ఉద్యోగులలో 60 మంది ఉద్యోగులు ఆఫీసు ప్రేమలో భాగమవుతున్నారంటూ షాకింగ్ విషయాలు తెలిపింది. హైలెట్ ఏంటి అంటే వీరిలో 40 శాతం మంది తమ పార్టనర్?తో కలిసి జీవించలేకపోతున్నామనే రీజన్ చూపించి.. ఆఫీస్ రిలేషన్?లోకి వెళ్తున్నారట. అటు తమ పార్టనర్?తో పాటు.. ఇటు లవ్?లో ఉన్నవారిని మోసం చేస్తూ ప్రేమ బంధాన్ని కొనసాగిస్తున్నట్లు తేలింది. ఫోర్బ్స్ అడ్వైజర్స్ చేసిన ఈ సర్వేలో 2000 మంది ఉద్యోగులు పాల్గొనగా.. వారిలో 61 శాతం మంది ఈ తరహా రిలేషన్?లోకి వెళ్లినట్లు తెలిపారు. 50 శాతం మంది ఉద్యోగులు తమ సహోద్యోగులను ఫ్లర్ట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇండియాలోని పలు నగరాల్లో ఈ ఆఫీస్ ప్రేమలు పెరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇండియాలో, ప్రపంచవ్యాప్తంగా పెద్ద నగరాల్లో పని చేసే ఉద్యోగుల్లో 20 నుంచి 25 శాతం మంది తమ సహోద్యోగితో రిలేషన్ పెంచుకున్నట్లు తెలిపారు. ఆఫీస్?లో ఈ తరహా రిలేషన్స్ పెరగడానికి కొన్ని కారణాలు ఉన్నాయట. దానిలో మొదటిది ఏంటి అంటే.. ఆఫీస్ తర్వాత బయటకు వెళ్లి లవ్? లైఫ్?ని వెతుక్కోవడం కష్టమవుతుందట. అంత సమయం ఉండట్లేదు కాబట్టి.. పైగా ఆఫీస్?లోనే ఎక్కువ సమయం ఉంటారు కాబట్టి.. బయటకు వెళ్లే అవసరం లేకుండా అదే ప్రదేశంలో లవ్ లైఫ్?ని ఎంచుకుంటున్నారట. ఈ తరహా ప్రేమను కొనసాగించడం చాలా ఈజీ అని 65 శాతంమంది ఒప్పుకున్నారు.సమస్యలను ఒకరికొకరు పంచుకోవడం ప్రారంభించినప్పుడు ఈ స్నేహం మొదలవుతుందన్నారు. ఈ తరహా రిలేషన్ కొనసాగించేవారు వర్క్?ని పక్కన పెడుతున్నారా అంటే లేదట. ఇంకా త్వరగా తమ టార్గెట్స్?ని కంప్లీట్ చేస్తున్నారట. అప్పుడు తాము ప్రేమించిన వారితో ఎక్కువ సమయం గడపవచ్చని భావిస్తున్నారట. ఈ ఆఫీస్ రిలేషన్ వల్ల కుటుంబంపై కచ్చితంగా ప్రభావం ఉంటుందట. ఎందుకంటే బయట కావాల్సిన రిలీఫ్ దొరికేస్తుంటే ఇంక ఇంట్లో దాని గురించి ఆలోచించట్లేదట. పైగా ఇంటికెళ్తే ఖర్చులు, బాధలు, వంటివే ఎక్కువగా కనిపిస్తాయట. కేవలం తిని, పడుకోవడానికి ఇంటికి వెళ్లేవారు కూడా ఉన్నారు. మరి ఫ్యామిలీతో టైమ్ స్పెండ్ చేసే వీలు ఎక్కడ ఉంటుంది. ఈ ఆఫీస్ రిలేషన్స్ వల్ల సొంత ఫ్యామిలీకి దూరమవుతున్నారని గుర్తిస్తే ఈ ట్రెండ్ కాస్త కనుమరుగయ్యే అవకాశముంది. ఇది క్లాసిక్ రిలేషన్?గా చెప్పొచ్చు. ఇద్దరు వ్యక్తులు జీవితాంతం కలిసి ఉండాలని కోరుకుంటూ లేదా డేటింగ్ చేస్తూ పెళ్లి చేసుకోవాలనుకుంటే దానిని రిలేషన్?షిప్ అంటారు. దీనిలో కమిట్?మెంట్ మేజర్ రోల్ ప్లే చేస్తుంది. అలాగే ఒకరికొకరు ఇచ్చుకున్న ప్రామిస్?లను వర్క్? అవుట్ చేసేందుకు ఇద్దరు ప్రయత్నిస్తూ ఉంటారుఈ రిలేషన్?లో ఇద్దరూ ఒకరినొకరు ఇష్టపడతారు. కానీ దానికంటూ ఏమి పేరు పెట్టరు. వీరు డేట్స్?కి వెళ్తారు. రోజంతా చాటింగ్ చేసుకుంటారు. కొన్ని సందర్భాల్లో రొమాన్స్ కూడా చేసుకుంటారు. కానీ ఈ రిలేషన్?ని సీరియస్?గా తీసుకెళ్లరు. పరిస్థితులకు అనుగుణంగా తమ రిలేషన్ కొనసాగిస్తారు. ఈ రిలేషన్?లో ఇద్దరూ ప్రేమించుకుంటారు. అలాగే వీరిద్దరూ వేరే వాళ్లతో రిలేషన్?ని పెట్టుకున్నా ఎలాంటి గొడవలు లేకుండా యాక్సెప్ట్ చేస్తారు. ఈ రిలేషన్?షిప్?ని కమ్యూనికేషన్?తో, నమ్మకంతో ముందుకు తీసుకెళ్తారు. ఎలాంటి జెలసీ ఉండదు. ప్రేమించుకున్న ఇద్దరు వ్యక్తులు సిటీకి దూరంగా, విదేశాల్లో ఉంటూ తమ ప్రేమను కొనసాగిస్తే దానిని లాంగ్ డిస్టెన్స్ రిలేషన్?షిప్ అంటారు. తమ శారీరక, మానసిక రిలేషన్?ని కాల్స్, మెసేజ్?లు, వీడియో చాట్స్?తో రిప్లేస్ చేస్తారు. వాళ్లు కలిసినప్పుడు ఆ మూమెంట్?ని సెలబ్రేట్? చేసుకుంటారు. ఇద్దరు ప్రేమించుకున్న వ్యక్తులు విడిపోయేంత గొడవపడిన మళ్లీ కలిసి ఉండడాన్ని లవ్ హేట్ రిలేషన్?షిప్ అంటున్నారు. వారిపై ప్రేమను, కోపాన్ని, ఫ్రస్టరేషన్?ని కూడా ఒకేలా ఎదుటి వ్యక్తికి చూపిస్తారు. క్రిస్పీగా చెప్పాలంటే వారు ఒకరికొకరు అర్థంకారు. కానీ కలిసే ఉంటారు. విడిపోయి ఉండలేరు. ఆఫీస్ కోసం తర్వగా ఇంటి నుంచి బయల్దేరడం, ఆఫీస్? నుంచి లేట్?గా రావడం వల్ల వారికి ఆఫీస్? అన్ని రకాలుగా సేఫ్ అనిపిస్తుందని తెలిపారు. ఎక్కువ సమయం ఆఫీస్?లోనే గడపడం వల్ల బంధం పెరుగుతుందట. ఆఫీస్? ఒత్తిడిలో వారికి ఈ రిలేషన్ రిలీఫ్?ని ఇస్తుందని పేర్కొన్నారు. అలాగే టెక్నాలజీ కూడా వీరి బాండింగ్ పెంచడంలో హెల్ప్ అవుతుందని.. ఇంట్లో ఉన్నా సరే ఆఫీస్ మీటింగ్ అంటూ.. వర్క్ కాల్స్ అంటూ రిలేషన్‌ని కంటిన్యూ చేయడం ఈజీ అవుతుందని గుర్తించారు. ఇంట్లో ఉండే సమయం తగ్గిపోవడం వల్ల లవ్ లైఫ్ కూడా తగ్గిపోతుంది. దానివల్ల ఆఫీస్ అఫైర్స్ పెరుగుతున్నాయట. అలాగే ఈఎంఐలు, పిల్లల టెన్షన్, ఇతర ఖర్చులు ఇంటికి వెళ్లాక పూర్తి రిలేషన్‌పై ప్రభావం చూపిస్తున్నాయట. అందుకే రిలీఫ్?కోసం ఇంటి బయట రిలేషన్‌ని కొనసాగిస్తున్నారట.

## రాఘవాపురంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి

# బండారు శంకరయ్యను గెలిపించాలి

**- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి**








**బీబీనగర్, డిసెంబర్ 12, (తెలంగాణ దిశ)** :గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా భువనగిరి నియోజకవర్గం బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి బండారు శంకరయ్యను ఈ నెల 14వ తేదీన జరిగనున్న సర్పంచ్ ఎన్నికలలో ఉంగరం గుర్తు పైన ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కళ్ళ బొల్లి మాటలు విని ఆగము ఆగము కావద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లో వచ్చిన తర్వాత ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదన్నారు.
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి తప్ప, ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థల ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గుట్ట ట్రస్టు బోర్డు మాజీ సభ్యురాలు గుంటిమీది దయాకర్ భాగ్యమ్మ, జక్కి నగేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బుయ్య కిషోర్ గౌడ్, దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బి. అశోక్, సర్వ బస్వరాజు గౌడ్, శివగోని రంగయ్య, ఒంగరి రమేష్, బండారి ఆనంద్ గౌడ్, బండారి రాఘవేంద్ర గౌడ్, దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, అంబటి పరిశరాం, జిల్లా నాయకులు కుతాడి సురేష్, హరీష్, వెంకటేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ భారీ వృక్షాలు కూలుతాయేమో..?

**- ప్రమాదం సంభవిస్తే కానీ అధికారులు స్పందించరా...! - భారీ వృక్షాలు ఏ క్షణంలోనైనా కూలిపోయే స్థితి, ప్రజల్లో భయం, అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం - ప్రజాప్రతినిధులు పట్టించుకోరా...! - ఆవేదన వ్యక్తం చేస్తున్న కాలనీలా వాసులు**








**కాప్రా, డిసెంబర్ 12, (తెలంగాణ దిశ):** కాప్రా డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ ప్రధాన రహదారిలో రెండు భారీ వృక్షాలు ఏ నిమిషంలో నేలకూలుతాయో తెలియని ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. పలువురు కాలనీవాసులు, తరచూ రాకపోకలు సాగించే వాహన చోధకులు అధికారులకు ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేస్తున్న స్పందించే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు అంచున నిలిచి ఉన్న రెండు భారీ వృక్షాలు వర్షాలు, గాలుల కారణంగా కాలక్ర మేనా బలహీనపడి ఏ క్షణంలోనైనా నేలకూలే పరిస్థితిలో ఉన్నాయి. ప్రతిరోజు ఈరోడ్డు గుండా రాకపోకలు సాగించే వందలాది వాహనదా రులు, పాదచారులు ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనలో ప్రయాణం చేస్తున్నారు. చెట్లు కూలి ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా అని ప్రశ్నిస్తున్నారు. ఈ రెండు భారీ వృక్షాలు నేల కూలితే ప్రమాదాలు తప్పవని హెచ్చరిస్తున్నారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. జరగబోయే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## నేడు ఏఎస్ రావునగర్ అణుపురంలో


# “సంప్రీతి తెలుగు కిచెన్” ప్రారంభం







**ఏఎస్ రావునగర్, డివిజన్ 12, (తెలంగాణ దిశ):** ఏఎస్ రావునగర్ ప్రధాన రహదారిలో అణుపురం రాధిక థియేటర్ పక్కన ఎస్ఎస్ హైట్స్ బిల్డింగ్ రెండవ అంతస్తులో ఏర్పాటు చేసిన “సంప్రీతి తెలుగు కిచెన్” శనివారం ఘనంగా ప్రారంభం కానుంది. తెలుగుదనం, సంప్రదాయ రుచి, ఇంటి వంటల సుగంధంతో తెలంగాణ - ఆంధ్ర భోజన ప్రియులకు ప్రత్యేక ఆకర్షణగా ఈ కిచెన్ రూపుదిద్దుకుంది. తెలుగు సంప్రదాయ వంటకాలు మన సంస్కృతి, మన సొంత రుచుల ప్రతీక అని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో ఫాస్ట్ ఫుడ్ సంస్కృతి కరిగిపోవడంతో అసలు ఆరోగ్యం సంప్రదాయ భోజనంలోనే ఉందని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. సంప్రీతి తెలుగు కిచెన్‌లో స్వచ్ఛమైన పదార్థాలతో, ఇంటి మామిడి పళ్ల ఊరగాయలు, వంట వెన్న, మంచి అన్నం, పప్పులు, కూరలు, దేశి రుచులతో ప్రత్యేకంగా వంటలు అందించనున్నారని నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా సూప్స్, స్టార్టర్స్, చైనీస్ రైస్ పాలావ్, బ్రెడ్స్, తాళి, తందూరి కాంబోస్, డజర్ట్స్, మోక్టైల్స్ అందుబాటులో ఉంటాయన్నారు. వీటితోపాటు విభిన్నమైన తెలుగు వంటకాలతో సేవలు అందించనున్నట్లు చెప్పారు. ప్రత్యేకంగా శని, ఆదివారం రోజుల్లో సంప్రదాయ పండుగ వంటకాల మెనూ కూడా అందుబాటులో ఉంచనున్నారని తెలిపారు. పరిశుభ్రత, నాణ్యత, ఇళ్లలో తింటున్న అనుభూతిని కస్టమర్లకు అందించడమే తమ లక్ష్యమని నిర్వాహకులు స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన వాతావరణంలో భోజనం చేయడానికి అనువైన విధంగా కిచెన్‌ను తీర్చిదిద్దామని చెప్పారు. తెలుగు సంప్రదాయ రుచుల కోసం సంప్రీతి తెలుగు కిచెన్ ఒక కొత్త చిరునామాగా నిల్వనుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బేతి సుభాష్ రెడ్డి, ఎన్ విఎస్ఎస్ ప్రభాకర్, నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి తదితరులు హాజరవుతున్నారని సంప్రీతి తెలుగు కిచెన్ నిర్వాహకులు సింగం సత్తయ్య తెలిపారు.










# లాభమా?.. నష్టమా?




అమెజాన్,ఫ్లిప్‌కార్ట్, మీషో, మింత్రా ఇలా అనేక ఆన్‌లైన్ షాపింగ్ వేదికల్లో పండుగ సీజన్ వచ్చిందంటే చాలు ఎక్కడలేని ఆఫర్లు కనిపిస్తాయి. కస్టమర్లను టెంప్ట్ చేసేలా ఉంటాయవి. వీటిలో పలు ఈఎంఐ ఆఫర్లు, ప్రధానంగా నో-కాస్ట్ ఈఎంఐ ఆఫర్లు దర్శన మిస్తుంటాయి. ఎస్బీఐ, యాక్సిస్, ఐసీఐసీఐ, కొటక్ మహీంద్రా, ఫెడరల్, హెచ్‌డీఎఫ్‌సీ తదితర బ్యాంకులతోపాటు బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి నాన్ బ్యాంకింగ్ సంస్థలూ వీటిని అందిస్తాయి.

అయితే మీరు చేసే లావాదేవీకి సంబంధించి ఉన్న డాక్యుమెంట్లను పూర్తిగా చదివితే ఉత్తమం. ఉదాహరణకు మ్యూచువల్ ఫండ్ ప్రకటనల్ని చూస్తే.. 'మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. స్కీంకు సంబంధించిన అన్ని పత్రాలను జాగ్రత్తగా చదవండి' అని ఉంటుంది.

దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు డాక్యుమెంట్లలో ఏముందనేది తెలుసుకోవడం ఎంత ముఖ్యమోనని. కనుక మనకు తెలియని కొన్ని చార్జీలు కూడా ఈ నో-కాస్ట్ ఈఎంఐలకు జత కలిసి ఉండొచ్చు. అన్నిసార్లూ ఇలాగే ఉంటుందనేది కాదు. కానీ ముందే పరిశీలించడం తెలివైన పని. మీరు కొనే వస్తువు ధరను మీరు ఎంచుకున్న నెలలతో భాగించండి. ఆ వచ్చేదే ఈఎంఐగా ఉంటే సమస్య లేదు. అంతకన్నా ఎక్కువగా ఉంటే ఏవేవో చార్జీలు పడ్డాయన్నమాటే. ఆయా బ్యాంకులనుబట్టి ఇవి రూ.199 నుంచి రూ.299దాకా ఉంటాయి. అలాగే ప్రాసెసింగ్ ఫీజులుంటాయి. వీటిపై జీఎస్టీ సైతం పడుతుంది. ఇక ఒక్క ఈఎంఐ చెల్లించకపోయినా.. ఆలస్య రుసుములు, జరిమానాలు, వడ్డీలు విధిస్తారు. పైగా క్రెడిట్ స్కోర్ దెబ్బ తింటుంది. సంప్రదాయ మార్కెట్‌లో..:

ఈఎంఐల్లో కాకుండా ఒకేసారి నగదు చెల్లించి కొనే వీలుంటే.. ఒక వస్తువుపై ఆన్‌లైన్‌లో కనిపించే ధరకన్నా మన దగ్గర్లోని దుకాణాలు లేదా ఆయా స్టోర్లలోనే దాని రేటు తక్కువగా ఉంటుంది. అందుకే ఏదైనా వస్తువును ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయాలనుకుంటే మార్కెట్‌లో రేట్లు ఎలా ఉన్నాయి? అన్నది చూసుకోవాలి. దుకాణదారులతో బేరమాడితే ఇంకాతక్కువకు వచ్చే వీలున్నది. పైగా ప్రాసెసింగ్ ఫీజులు, ఇతర అనవసరపు చెల్లింపులకు తావులేకుండా డీల్ చేసుకోవచ్చు. కాబట్టి ఈపండుగ సీజన్ షాపింగ్‌ను పక్కాగా ప్లాన్ చేసుకోండి. బయట మార్కెట్‌లో, ఆన్‌లైన్‌లో ఏయే ధరలున్నాయి అన్నది చూసుకోండి. బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులపైలభించే ఆఫర్లనూ గమనించి ముందుకెళ్తే మరింత లాభదాయకం.

# సర్కారీ ఆఫీసుల్లో.. సోలార్ వెలుగులు



**మెదక్,తెలంగాణ దిశ :** ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్స హించడంతో పాటు కరెంట్ బిల్లుల భారం తగ్గించుకోవాలని భావిస్తోంది. ఆదిశగా చర్యలు తీసుకోవాలంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ క్రమంలో దృష్టి సారించిన యంత్రాంగం సంగారెడ్డి జిల్లాలోని ఆయా ప్రభుత్వ భవనాలు, వాటికి వినియోగిస్తున్న విద్యుత్ కనెక్షన్ల వివరాల సేకరణలో నిమగ్నమైంది. పూర్తిస్థాయి సమాచారం సేకరించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వా నికి నివేదించాలని ఆదేశించినప్పటికీ భారీ వర్షాల నేపథ్యంలో ఆలస్యమైంది. తదుపరి ఆదేశాలకు అనుగుణంగా ప్లాంట్ల ఏర్పాటు కు చర్యలు చేపట్టనున్నా రు. ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. దీంతో బిల్లులు భారీగా వస్తున్నాయి. సరిపడా నిధులు లేనికారణంగా పలు శాఖలు కరెంట్ బిల్లులు సైతం చెల్లించలేని పరిస్థితి. రూ.కోట్లలో బకాయిలు పేరుకుపో తున్నాయి.

ఇది ప్రభుత్వానికి తీవ్ర భారమవుతోంది. దీనిపై దృష్టి సారించిన సర్కారు జిల్లాలోని ఆసుపత్రులు, అంగన్వాడీలు, పాఠశాలలు, పంచా యతీ, ఇతర కార్యాలయాల భవనాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ప్లాంట్లను టీజీ రెడ్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా యంత్రాంగం ప్రభుత్వ కార్యాలయాల భవనాల గుర్తింపునకు కసరత్తు చేపట్టింది. ఇటీవల అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ భవనాల వివరాలు అందించాలని ఆదేశించారు.

గ్రామీణ ప్రాంతాల్లో కార్య దర్శులు వివరాలు సేకరిస్తుండగా , మున్సిపల్ పరిధిలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు. భవనం పై కప్పు విస్తీర్ణం, విద్యుత్ కనెక్షన్ కేటగిరీ, నెల వారీగా వినియోగం వంటి సమాచారం సేకరిస్తున్నారు. విద్యుత్ వినియోగం తక్కువగా ఉండే చోటఎల్టీ, ఎక్కువగా ఉన్న భవన సముదాయాలపై హెచ్టీ సర్వీసులతో కూడిన ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. కలెక్టరేట్,జిల్లా ఆసుపత్రి వంటి విశాల భవనాలపై 100 కిలో వాట్లకు పైబడి సామర్థ్యంతో కూడిన ప్యానెళ్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. క్షేత్రస్థాయి సమాచారం ఆధారంగా ప్రతిపాదలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతారు. బడ్జెట్ కేటాయింపు లకు అనుగుణంగా ఏర్పాటు చేయనున్నారు. తద్వారా విద్యుత్ ఆదాతో పాటు, పర్యావరణ పరిరక్షణకు ప్రయోజ కనకరంగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

# అంతకంతకు పెరుగుతున్న అప్పులు..?




**హైదరాబాద్,తెలంగాణ దిశ :** "రోడ్లు వేస్తున్నాం. విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. మెడికల్ కాలేజీలు కడుతున్నాం. అందరికీ తాగునీరు అందిస్తున్నాం. దేశ సౌభాగ్యాన్ని సరికొత్త పుంతలు తొక్కిస్తున్నాం.. గడచిన పది సంవత్సరాలలో దేశ అభివృద్ధిని పరుగులు పెట్టించాం. ప్రపంచ వేదికల మీద మన దేశానికి సమున్నత స్థానాన్ని కల్పించాం" ఇలానే ఉంటున్నాయి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలు. మనదేశంలోనే కాదు, ప్రపంచ వేదికల మీద ఆయన ఇలానే మాట్లాడుతున్నారు.వాస్తవానికి ఆయన మాటల్లో కొంత నిజం ఉండొచ్చు.కానీ భారతదేశ అప్పులు మాత్రం అంతకంతకు పెరుగుతున్నాయి.. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన నాటు నుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అప్పు రెండు వందల లక్షల కోట్లకు చేరుకుంది. ఇది దేశస్తుల జాతీయ ఉత్పత్తిలో 56.1 శాతానికి చేరుకుంది. కేంద్రానికి వివిధ రూపాలలో వస్తున్న ఆదాయంలో 37.32% రుణాలకు సంబంధించి చెల్లించాల్సిన వడ్డీలకే సరిపోతుంది. ఇదేదో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు కాదు.. సాక్షాత్తు పార్లమెంట్ సాక్షిగా కేంద్రం వెల్లడించిన వివరాలు.2015 -16 లో కేంద్రం అప్పులు 70.88 లక్షల కోట్లు ఉండగా.. గడచిన పది సంవత్సరాలలో అది 18,190 శాతం పెరిగింది. స్థూల జాతీయోత్పత్తిలో రుణాలకు సంబంధించిన నిష్పత్తి 51.5 నుంచి 56.1 శాతానికి చేరుకుంది. దశాబ్ద కాలంలో కేంద్రం 100 లక్షల కోట్లకు మించి అప్పు చెల్లించింది. ఇందులో అసలు 32.61 లక్షల కోట్లు కాగా.. వడ్డీ 85.17 లక్షల కోట్లు కావడం విశేషం. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో వడ్డీలకు సంబంధించిన చెల్లింపుల కోసం 2015 -16లో 36.96% ఉండగా.. ఇప్పుడు ఏకంగా అది 37.32 శాతానికి పెరిగింది. రాష్ట్రాల వారీగా చూసుకుంటే అప్పులలో తమిళనాడు 9.55 లక్షల కోట్లతో మొదటి స్థానంలో ఉంది. 8.57 లక్షల కోట్లతో ఉత్తర్ ప్రదేశ్ రెండవ స్థానం, మహారాష్ట్ర 8.12 లక్షల కోట్లతో మూడో స్థానంలో ఉన్నాయి. కేంద్రం అప్పులు 200 లక్షల కోట్లకు చేరిన నేపథ్యంలో ప్రతిపక్షాలు ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తోంది. తాము అధికారంలో ఉన్నప్పుడు దేశ ప్రజల ఆదాయానికి లోబడి అప్పులు చేశామని.. ఇప్పుడు కేంద్రం మాత్రం ఇష్టానుసారంగా అప్పులు చేస్తోందని.. అప్పులకు తగ్గట్టుగా అభివృద్ధి మాత్రం కనిపించడం లేదని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. బిజెపి ప్రతిపక్షంలోఉన్న రాష్ట్రాలలో అప్పుల గురించి మాట్లాడుతోం దని.. కేంద్రంలో అధికారంలో ఉన్న నేపథ్యంలో వారు తెచ్చిన అప్పుల గురించి మాట్లాడటం లేదని సెటైర్లు విసురుతున్నది.

# ఇంజనీరింగ్ కాలేజీల క్వాలిటీ ఆధారంగానే ఫీజులు..

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు పాత ఫీజులే బీ టెక్ కాలేజీల్లో అమలులో ఉంటాయని కౌన్సెలింగ్ నిర్వహించారు. చాలా మంది విద్యార్థులు కూడా ఆయా కాలేజీల్లో జాయిన్ అయ్యారు. దీంతో గత సంవత్సరం ఎలాంటి ఫీజులు వసూలు చేశారో.. ప్రస్తుతం కూడా అవే ఫీజులు వసూలు చేశారు. ఆ ఫీజులకే విద్యార్థులు అడ్మిషన్లు కూడా తీసుకున్నారు. అయితే ఎప్పటి నుంచో ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు ఫీజులు పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా.. వీటిపై స్పందించిన రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్యా కళాశాలల్లో ఫీజుల పెంపుపై ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఫీజుల పెరుగుదల కేవలం యాజమాన్యాల డిమాండ్ ఆధారంగా కాకుండా.. ఆయా కళాశాలల్లో అందుబాటులో ఉన్న విద్య నాణ్యత, ప్రమాణాలను బట్టి మాత్రమే నిర్ణయించబడుతుందని పేర్కొంది. దీనికి సంబంధించి ప్రభుత్వం కొత్త నిబంధనలను జారీ చేసింది. ఇప్పటికే ప్రవేశాలు, తరగతులు ప్రారంభమైన నేపథ్యంలో ఈ కొత్త విధానం ప్రాధాన్యతను సంతరి ంచుకుంది.విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతోనే ఈ మార్పులు తీసుకొచ్చినట్లు ప్రభుత్వం పేర్కొంది.

కొత్త ఉత్తర్వుల ప్రకారం, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజులను నిర్ణయించే ముందు అనేక అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది.విద్యార్థుల హాజరుశాతం,ఫేషియల్ రికగ్నిషన్‌అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు, పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహించడం వంటివి ఇందులో ఉన్నాయి. అలాగే.. కళాశాలలు ఇస్తున్న విద్య నాణ్యత, విద్యార్థులకు లభించే ప్లేస్‌మెంట్ అవకాశాలు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనల అమలును కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తారు.

ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని.. ఒక సమగ్రమైన నివేదిక ఆధారంగానే ఫీజుల పెంపుపై నిర్ణయం ఉంటుంది.ఈ విధానంవల్ల నాణ్యమైన విద్యను అందించే కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేయడానికి అవకాశం లభిస్తుంది. అదే సమయంలో.. తక్కువ ప్రమాణాలతో నడుస్తున్న కళాశాలలకు ఫీజుల పెంపు ఆశించినంతగా ఉండకపో వచ్చు. ఇది ఇంజనీరింగ్ విద్యలో ప్రమా ణాలను పెంచుతుం దని ప్రభుత్వం భావిస్తోంది. విద్యార్థులు ఇకపై కేవలం ఫీజుల ఆధారంగా కాకుండా.. కళాశాల నాణ్యతను బట్టి ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ మార్పుల వల్ల తెలంగా ణలో ఇంజనీరింగ్ విద్య మరింత పారదర్శకంగా, జవాబుదారీగా మారుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అటువిద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు కళాశాలల ఎంపికలో ఈ కొత్త నిబంధనలను దృష్టిలోఉంచుకోవాల్సి ఉంటుంది.ఏటా లక్షల్లో విద్యార్థులు బీటెక్ పూర్తిచే సుకొనిబయటకు వస్తున్నారు. క్యాంపస్ ప్లేస్ మెంట్స్ అనేవి కొంత మందికి మాత్రమే వస్తున్నాయి. రానివాళ్లు బయట మార్కెట్లో ఉద్యోగం కోసం ప్రయ త్నిస్తున్నారు. చదివిన చదువుకు సంబంధం లేకుండా ఉద్యోగాలు చేసేవారు ఇప్పటికే చాలా మంది ఉండగా.. కొత్తగావచ్చేవారితో ఆసంఖ్య పెరుగుతోంది.దీనికి గలకారణం విద్యా ర్థులు కమ్యూనికేషన్ స్కిల్స్,నాణ్యమైన విద్య లేకపోవడమే. దీనిలో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# మణుగూరులో బూడిద బతుకులు


## మసిబారుతున్న పల్లెలు

**మణుగూరు,తెలంగాణ దిశ :** భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం వెలుగులతో పాటు సమీప గ్రామాలకు వ్య ర్థాలను పంచుతోంది. పొగ ద్వారా వచ్చే వా యు కాలుష్యానికి తోడు బొగ్గుమండించగా మిగిలిన బూడిద ప్రజలను కమ్మేస్తుంది. ప్రజలతో పాటు పశువులు సైతం అనారోగ్యానికి గుర వుతున్నాయి. పల్లెల నుండి పచ్చని చెట్ల వరకుబూడిద కమ్మేయడంతో ఎండి పోతున్నాయి. పంటలు సైతం వేయలే కపోతున్నా మని రైతులు గగ్గోలు పెడుతున్నారు. గ్రీన్ బెల్టు ఏర్పాటు, రక్షణ చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిమ్మ కునీరెత్తినట్లు వ్య వహరిస్తున్నా రనీ, చర్మ, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో పాటు దీర్ఘకాలిక రోగాలు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంటు (బిటిపిఎస్) పరిసర గ్రామాల ప్రజల ఇబ్బందుల పై విజయ క్రాంతి పరిశీలనాత్మక కథనం...ఎక్కడైనా పరిశ్రమలు వ స్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెంది, స్థానికులకు ఉపాధి అవకాశాలు వస్తాయి.కానీ రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న బిటిపి ఎస్ పరిసర పల్లెలకు పరిశ్రమ శాపంలా మారిందని గ్రామాలలో కాలుష్యం భయాం దోళనలు రేకెత్తిస్తోందని, థర్మల్ స్టేషన్ నుంచి వెలువడే పొగ,బూడిద వల్లవాయు, జల కాలుష్యం ఏర్పడు తోం దని స్థానికులు చెబుతున్నారు. రోజుకు వం దల సంఖ్య లో లారీల ద్వారా బూడిద తరలింపు జరపడం వ ల్ల చుట్టుపక్కల గ్రామా ల్లో వాయు కాలుష్యం ప్రమాదకర స్థితికి చేరిందని వాపోతు న్నారు.ప్లాంట్ చిమ్నీల నుంచి వెలువడే పొగ ఉ క్కిరి బిక్కిరి చేస్తుండ గా బూడిద వ్యర్థాలు గాలిలో కలిసి కాలుష్యం పెరిగి పచ్చటి పల్లెలను బూడిద కమ్మే స్తోంది. థర్మల్ ప్లాంట్ నుంచి వెలువడే వాయుకాలుష్యం దెబ్బకు పరి సర గ్రామాలు విలవిల లాడు తుండగా ఆయా కాలుష్య కారకాలను పీల్చుకుని ప్రజ లు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇక పశు పక్ష్యాదుల సంగతి సరే సరి.

విష పూరిత కాలుష్య రేణువులు వెలు వడకుండా చర్యలు చేపట్టాల్సి ఉన్నా..బిటిపి ఎస్ అధికారుల పట్టింపులేని తనంతోనే తమకు ఈ ఇబ్బందులు ఎదురవు తున్నాయని బాధిత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధర్నాలు, ఆం దోళనలు చేసి నప్పుడు ప్రజా ప్రతినిధుల సమక్షంలో హామీలుఇస్తున్నా.. ఆత ర్వాత వాటిని తుంగలో తొకడం షరామా మూలైందని మండి పడుతున్నారు... కళ్లు, ఒళ్లు మండి పోతున్నా యని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.భద్రాద్రి పవర్ ప్లాంట్ నుండి వెలు వడుతున్న బూడిద (యాప్) తరలించే బూడిద ట్యాంకర్లే ప్రధాన రహదారి నిండా దర్శనమిస్తున్నాయి. వాటి మూలంగా అనేక ప్రమా దాలు చోటు చేసుకుంటున్నాయి. ట్యాంకర్ల నుండి వెలువడుతున్న బూడిదతో పీల్చేగా లి... తినే తిండి.. తాగే నీరూ కలుషితమై ప్రజలను అనారోగ్య పాలు చేస్తోంది. శ్వాసకోశ సంబంధించిన వ్యాధులు, చర్మ సంబంధిత వ్యాధులతో జీవితాలు మసకబారి పోతున్నా యి.చివరకు పరిసర గ్రామాల ప్రజల ఇక్కట్లు బూడిద ముసిరిన బతుకులుగా మారుతున్నాయి. బూడిద, దుమ్ము, ధూళి కారణంగా ఒంటిపై దద్దుర్లు , చర్మంపై మచ్చలు వస్తున్నా యని, ప్రజలు ఆగ్రహిస్తున్నారు. పరిశ్రమ ప్రభావిత గ్రామాలో యాజ మాన్యం తో పాటు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వారం వారం వైద్య పరీక్షలు చేయా ల్సి ఉన్నా గ్రామాల్లో ఆపరిస్థితి కనిపించడం లేదని. ప్రారంభంలో కొంత కాలం సీఎస్ ఆర్ కింద యాజమాన్యం మొక్కుబడి శిబిరాలు నిర్వహిం చినా.. ఇ ప్పుడు తమ వైపు కన్నెత్తి చూడటం లేదనిబాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్లాంట్ నుండి వెలబడుతున్న యాష్ కా రణంగా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అ నేక ఇబ్బందులకు గురవుతున్నారు. త్రాగే మంచి నీటి నుండి పండించే పంటల వరకు ప్రజలుఇ బ్బందులను పడుతున్నారు. పరిసర గ్రామాలైన చిక్కుడు గుంట, దమక్క పేట, సాంబాయి గూడెం, రాయిగూడెం, పోతిరెడ్డిపల్లి, ఏడుల్ల బయ్యారం, సీతారాంపు రం, ఉప్పాక, బొమ్మరాజుపల్లి తదితర గ్రామాల ప్రజలు నిత్యం బూడిదతో సహ జీవనం చేస్తున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా పవర్ ప్లాంట్ ను కొనసాగించాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదే శాలు ఉన్నప్పటికీ వాటిని పాటించడంలో బిటిపిఎస్ అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. నిత్యం మంచు దుప్పటిలా గ్రా మాలన్నీ బూడిదతో దర్శనమిస్తున్నాయి. వచ్చని చెట్లు బూడిద పారి నల్లగా మారిపోతున్నాయి.వరి, ఎత్తి, మిరప సాగుచేసే రైతుల కు దిగు బడులు తగ్గి అర్థం కాని పంట తెగు ళ్లతో నష్ట పోతు న్నామని ఆందోళన చెందు తున్నా రు .ఈ విషయంపై రాజ కీయనా యకులు,పలువురు ప్రకృతి ప్రేమికులు పలు మార్లుచర్యలు తీసుకోవా లని కోరిన కాలు ష్య సమస్యను అరికట్టడంలో ప్లాంట్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటి కైనా పవర్ ప్లాంట్‌యాజమాన్యం స్పందించి గ్రామాలలో కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు, నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# అమెరికా చదువులపై అనిశ్చితి!

## ట్రంప్ సర్కారు విధానాలే కారణం - సగానికి తగ్గిన భారత విద్యార్థులు



**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల వల్ల స్టూడెంట్ వీసాలపై అమెరికాకు వెళ్లేవారి సంఖ్య జూలైలో దారుణంగా తగ్గిపోయింది. జూలైలో కేవలం సుమారు 79,000 మంది మాత్రమే అమెరికాకు వెళ్లారు. 2025లో నెలవారీ గణాంకాలను పరిశీలించినపుడు జూలైలోనే అత్యధికంగా 28 శాతం తగ్గుదల కనిపించింది. భారత్ నుంచి వెళ్లే విద్యార్థులు 46 శాతం మేరకు తగ్గిపోగా, చైనా నుంచి వెళ్లేవారు 26 శాతం వరకు తగ్గిపోయారు. నిరుటితో పోల్చుకున్నపుడు వరుసగా నాలుగో నెలలో ఈ తగ్గుదల నమోదైంది. యూఎస్ ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేషన్ డాటాను విశ్లేషించిన బ్లూమ్‌బెర్గ్ ఈ వివరాలను వెల్లడించింది. 2023-24 విద్యా సంవత్సరంలో 3,32,000 మంది భారతీయ విద్యార్థులు అమెరికన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఎన్‌రోల్ అయ్యారు. ఆ ఏడాదిలో విదేశీ విద్యార్థుల్లో అత్యధికులు భారతీయులే. ఆ తర్వాతి స్థానంలో 2,77,000 మందితో చైనా విద్యార్థులు ఉన్నారు. ఆ సంవత్సరంలో రికార్డు స్థాయిలో 11 లక్షల మంది విదేశీ విద్యార్థులు అమెరికాకు వెళ్లారు. మొదటిసారి


అమెరికాకు వెళ్లే విదేశీ విద్యార్థులు 30 శాతం మేరకు తగ్గుతారని ఆ దేశంలోని విద్యా సంస్థలు అంచనా వేశాయి. ఫలితంగా 2.6 బిలియన్ డాలర్ల మేరకు ట్యూషన్ రెవిన్యూ నష్టం వస్తుందని అంచనా వేశాయి. మరో అంచనా ప్రకారం, ఈ ఏడాదిలో 1,50,000 మంది విద్యార్థులు తగ్గుతారని, ఫలితంగా ఆగస్టు చివరి-సెప్టెంబరు ప్రారంభంలో సెమిస్టర్‌లో హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్టర్‌కు 7 బిలియన్ డాలర్ల నష్టం వస్తుందని, అమెరికాలోని వివిధ నగరాల్లో 60,000కుపైగా ఉద్యోగాలపై ప్రభావం పడుతుందని తెలుస్తున్నది.

**బిగ్ బ్యూటిఫుల్ కాదు, బిగ్ అగ్లీ చట్టం!:**

ట్రంప్ సర్కారు తీసుకొచ్చిన బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్ వల్ల అనేక మార్పులు జరుగుతున్నాయి. విశ్వవిద్యాలయాలకు నిధుల కోత, ఉద్యోగులపై వేటు వంటి వాటితో పాటు భారతీయ విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడుతున్నది. తాజాగా అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000కుపైగా స్టూడెంట్ వీసాలను రద్దు చేసింది. వీసా స్క్రూటినీ కఠినతరం అయింది. వీటిలో సుమారు 4,000 వీసాల రద్దుకు కారణం క్రిమినల్ ఉల్లంఘనలని, ఉగ్రవాదానికి మద్దతిచ్చినందుకు 200-300 వరకు రద్దయ్యాయని తెలిపింది. మరోవైపు యూఎస్ ఇమిగ్రేషన్ అధికారులు వీసా దరఖాస్తుదారుల సామాజిక మాధ్యమాల ఖాతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అమెరికాకు వ్యతిరేకంగా కానీ, యాంటీసెమెటిక్ కంటెంట్ కానీ ఉన్నాయేమో చూస్తున్నారు. దీంతో దరఖాస్తుదారులు పెట్టే ప్రతి పోస్టు ముప్పు తెచ్చిపెట్టేదిగా భావించవలసి వస్తున్నది.

వీసా ఇంటర్వ్యూలు వాయిదా: స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆదేశాల మేరకు కాన్సులేట్లు ఎఫ్-1 వీసాల కోసం కొత్త అపాయింట్‌మెంట్ల షెడ్యూలింగ్‌ను తాత్కాలికంగా నిలిపేశాయి. దీంతో చాలా మంది ఆశావహులు చిక్కుకుపోయారు లేదా తమ ప్రణాళికలను వాయిదా వేసుకున్నారు. ఒకవేళ ఇంటర్వ్యూలు మంజూరైనా, దరఖాస్తుదారులు మునుపెన్నడూ లేనంత స్థాయిలో తనిఖీలకు గురవుతున్నారు.

# గంట చూసినా గండమే!



డిజిటల్ కంటి ఒత్తిడి.. ఆధునిక ఆరోగ్య సంక్షోభంగా మారుతున్నది. రోజుకు ఒక గంటసేపు స్మార్ట్‌ఫోన్‌తో గడిపినా.. ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నది. మానసిక, శారీరక ఇబ్బందులను కలిగిస్తున్నది. 'జర్నల్ ఆఫ్ ఐ మూమెంట్ రీసెర్చ్'లో ప్రచురితమైన తాజా అధ్యయనం.. ఈ విషయాన్ని వెల్లడించింది. రీల్స్ చూడటం, ఈ బుక్స్ చదవడం లాంటివి.. తీవ్రమైన కంటి అలసట, ఆందోళనతోపాటు నిద్ర సమస్యలనూ కలిగిస్తున్నట్లు తేల్చింది. భారతీయ యువతలో స్మార్ట్‌ఫోన్ వాడకం, కంటి సమస్యలపై ఈ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రోజుకు కనీసం గంటసేపు స్మార్ట్‌ఫోన్ వినియోగిస్తున్న వారి హెల్త్ డేటాను పరిశీలించారు. స్మార్ట్‌ఫోన్‌లో ఈ-బుక్ రీడింగ్, వీడియోలు చూడటం, సోషల్ మీడియా రీల్స్ (చిన్న వీడియోలు) ఉపయోగించడం లాంటి కార్యకలాపాలను రికార్డ్ చేశారు. ఈ సర్వేలో పాల్గొన్నవారిలో 60 శాతం మంది స్మార్ట్‌ఫోన్‌ను ఎక్కువసేపు ఉపయోగించిన తర్వాత తీవ్రమైన అసౌకర్యాన్ని అనుభవించినట్లు చెప్పారు. కంటి అలసట, మెడ నొప్పి, చెయ్యి లాగడం లాంటి లక్షణాలు ఉన్నట్లు వెల్లడించారు. 83 శాతం మందిలో ఆందోళన, నిద్రాభంగం, మానసిక అలసట వంటి రుగ్మతలను ఎదుర్కొంటున్నట్లు చెప్పుకొచ్చారు. ఇందుకు గల కారణాలను అధ్యయనకారులు వివరిస్తూ.. సోషల్ మీడియా రీల్స్ స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ వైవిధ్యాలను పెంచుతాయని అంటున్నారు. వీడియోలకు తగ్గట్టుగా స్క్రీన్ బ్రైట్‌నెస్ పెరగడం, తగ్గడం జరుగుతుంది. ఇక ఈ బుక్స్‌లో చిన్నచిన్న అక్షరాలను చదవడం.. కళ్లపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇలాంటి మార్పుల కారణంగా కనుపాప తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

ఇక ఒకేసారి 20 నిమిషాలకు మించి స్మార్ట్‌ఫోన్ వాడితే.. శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. డిజిటల్ పరికరాలు విడుదలచేసే నీలికాంతికి ఎక్కువసేపు గురికావడం వల్ల కంటి అలసట, నిద్ర రుగ్మతలు, దృశ్య సంబంధిత సమస్యలు వస్తాయని సర్వే ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు. డిజిటల్ పరికరాలపై గడిపే సమయం మాత్రమే కాకుండా.. ఉపయోగిస్తున్న కంటెంట్ కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఈ క్రమంలో స్మార్ట్‌ఫోన్ వినియోగంపై నియంత్రణ ఉండాలని సూచిస్తున్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ రణం

## 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన



**విశాఖపట్టణం,తెలంగాణ దిశ:** విశాఖ స్టీల్ ప్లాంట్ చుట్టూ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ప్రైవేటీకరణ అంశం గత కొన్నేళ్లుగా కుదిపేస్తోంది. అయితే ఈ ప్లాంట్ విషయంలో మాత్రం కేంద్రం అనుసరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. కొద్ది రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. దీంతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనేది జరగదని అంతా భావించారు. కూటమి నేతలు సైతం స్టీల్ ప్లాంట్ విషయంలో అనేక రకాలుగా భరోసా కల్పిస్తూ.. నమ్మకమైన ప్రకటనలు చేశారు. అయితే ఇటువంటి పరిస్థితుల్లో తాజాగా ఓ పరిణామం జరిగింది. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం పలు విభాగాలను ప్రైవేటు పరం చేసేందుకు టెండర్లు జారీచేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైంది. ప్రైవేటీకరణ లో భాగంగానే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు మొదలయ్యాయి. కార్మికులు,ఉద్యోగులు ఆందోళన బాట పడుతున్న నేపథ్యంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేయడంపై విస్మయం వ్యక్తం అవుతోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం అనుకున్నది సాధించి తీరుతుందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు.విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అనేది ఇప్పటిది కాదు. ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేసి తీరుతామని కేంద్రం పలుమార్లు స్పష్టం చేసింది. అదే సమయంలో వివరణ కూడా ఇచ్చింది. ఒకవైపు ప్రైవేటీకరణకు సంబంధించి ప్రకటనలు వచ్చాయి. మరోవైపు కేంద్ర మంత్రులు నేరుగా వచ్చి స్టీల్ ప్లాంట్ విషయంలో భరోసా ఇచ్చే ప్రయత్నాలు చేశారు. ప్లాంట్ ఉత్పత్తులకు సంబంధించి ఆర్థిక ప్యాకేజీ పదకొండు వేల కోట్ల రూపాయలను అందించింది కేంద్రం. దీంతో ప్రైవేటీకరణ అనేది నిలిచిపోయిందని అంతా భావిస్తున్న తరుణంలో ఆజాగా వెలువడిన ఒక నోటిఫికేషన్ సరికొత్త సమస్యను తెరమీదకు తెచ్చింది. అంచలంచెలుగా.. దశలవా రీగా ప్లాంట్ ను ప్రైవేటు పరం దిశగా అడుగులు పడుతున్నట్లు స్పష్టమవుతోంది. కర్మాగారాన్ని రక్షిస్తామని యాజమాన్యం ఒక వైపు ప్రకటనలు చేస్తూనే ఉన్నా.. మరోవైపు దశలవారీగా విభాగాలను ప్రైవేటీకరించేందుకు సిద్ధపడుతుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.స్టీల్ ప్లాంట్ లో చాలా రకాల విభాగాలు ఉంటాయి. అందులో ప్రస్తుతం 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ఉక్కు యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై ఉద్యోగులతో పాటు కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. యాళ్ల తరబడి నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూ వచ్చారు. అయినా సరే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. ఒక పద్ధతి ప్రకారం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించేందుకు అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటివరకు కొన్ని విభాగాలను ప్రైవేటీకరించేందుకు వరుసగా నోటిఫికేషన్లు జారీచేసింది యాజమాన్యం. తాజాగా ఒకేసారి 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన విడుదల చేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. ఒకవైపు ప్లాంట్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెబుతోంది. ఇప్పుడు ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది.వాస్తవానికి ఎట్టి పరిస్థితుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాదని కూటమి నేతలు హామీ ఇచ్చారు. కేంద్రంలో ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి. ఆపై పవన్ కళ్యాణ్ సైతం గుర్తింపు కలిగిన నాయకుడిగా ఉన్నారు. ఆయన సైతం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరిస్తే ఊరుకోమని హెచ్చరించారు కూడా. ప్లాంటు భవితవ్యం పై చాలా రకాలుగా హామీలు ఇచ్చారు. మరింత కష్టపడి ప్లాంట్ ఉత్పత్తిని కూడా పెంచాలని సూచించారు. దీంతో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారు ఉద్యోగులతో పాటు కార్మికులు. ఇలా చేస్తున్న క్రమంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేట్ పరం చేయడం మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. ఒకవేళ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగితే కూటమి నేతలపై సైతం ఒత్తిడి పెరగడం ఖాయం.

# భారీగా తగ్గనున్న మెడికల్ కేర్ ప్రొడక్ట్స్

ముంబై: ప్రధాని నరేంద్రమోదీ.. భారత ప్రజలకు ఒక హామీ ఇచ్చారు. దీపావళికి డబుల్ ధామాకా ఇస్తామని ప్రకటించారు. జీఎస్టీ (వస్తు, సేవల పన్ను) విధానంలో కీలక సంస్కరణలను ఈ దీపావళి నాటికి అమలు చేస్తామని తెలిపారు. ఈ సంస్కరణలు సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారులు, మధ్య మరియు చిన్న తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈలకు) ఊరట కలిగించనున్నాయి. ఈ మార్పుల ద్వారా రోజువారీ వినియోగ వస్తువుల ధరలు తగ్గనున్నాయని, ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చే విధంగా జీఎస్టీ వ్యవస్థ సరళీకరణ జరుగుతుందని మోదీ సూచించారు.ప్రధానమంత్రి మోదీ ప్రకటన ప్రకారం, జీఎస్టీ విధానంలో "తదుపరి తరం సంస్కరణలు" (జీఎస్టీ 2.0) ఈ దీపావళి నాటికి అమలులోకి వస్తాయి. ప్రస్తుత జీఎస్టీ నిర్మాణంలో ఐదు పన్ను స్లాబ్‌లు (0%5%,12%,18%, 28%), విలాసవంతమైన, హానికర వస్తువులపై అదనపు సెస్ ఉన్నాయి. సంస్కరణలతో స్లాబ్‌లు సరళీకరించనున్నారు. దీంతో ప్రస్తుత 12% స్లాబ్‌ను రద్దు చేసి, ఈ స్లాబ్‌లోని వస్తువులను 5% లేదా 18% స్లాబ్‌లకు బదిలీ చేయాలనే ప్రతిపాదన ఉంది. దీనివల్ల జీఎస్టీ నిర్మాణం సరళమవుతుంది. రోజువారీ వినియోగ వస్తువులు, గృహోపకరణాలు, ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లను తగ్గనున్నాయి. 28% స్లాబ్‌లోని వస్తువులలో 90% వస్తువులు 18% స్లాబ్‌కు, 12% స్లాబ్‌లోని 99% వస్తువులు 5% స్లాబ్‌కు మారే అవకాశం ఉంది. విలాసవంతమైన మరియు హానికర వస్తువులపై విధించే కంపెన్సేషన్ సెస్‌ను 40% ఏకరీతి రేటుగా మార్చాలని ప్రతిపాదన. ఇది ప్రస్తుత సెస్ రేట్లను (1% నుంచి 290% వరకు) సరళీకరిస్తుంది. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సమస్యలను పరిష్కరించడానికి ఇన్‌వర్టెడ్ డ్యూటీ నిర్మాణాన్ని సరిచేయడం, రిఫండ్ ప్రక్రియలను సరళీకరించడం లక్ష్యంగా ఉంది.ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన వస్తువుల జాబితాను పేర్కొనకపోయినప్పటికీ, నిపుణుల అంచనాల ప్రకారం.. కొన్ని రోజువారీ వినియోగ వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండీషనర్లు, ఇతర గృహ వినియోగ ఉత్పత్తులపై 28% నుంచి 18%కి జీఎస్టీ తగ్గవచ్చు. ఫ్రూట్ జ్యూస్‌లు, బటర్, చీజ్, కండెన్స్‌డ్ మిల్క్, డ్రై ఫ్రూట్స్, సాసేజ్‌ల వంటి ఉత్పత్తులు 12% లేదా 28% నుంచి 5% లేదా 18% స్లాబ్‌కు మారవచ్చు. మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, గాజ్, బ్యాండేజ్‌లు, డయాగ్నస్టిక్ కిట్‌ల వంటి ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గే అవకాశం ఉంది. ఆరోగ్య, జీవన బీమా ప్రీమియంలపై ప్రస్తుత 18% జీఎస్టీని 12% లేదా 5%కి తగ్గించాలని చర్చలు జరుగుతున్నాయి, దీనివల్ల బీమా సేవలు మరింత అందుబాటులోకి వస్తాయి. 10 రూపాయల లోపు ధర ఉన్న ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులు (షాంపూ, సబ్బు వంటి

చిన్న సాచెట్‌లు) 5% స్లాబ్‌లోకి వచ్చే అవకాశం ఉంది.జీఎస్టీ సంస్కరణలు ఆర్థిక వృద్ధి, సామాన్య ప్రజల జీవన నాణ్యతపై గణనీయమైన ప్రభావం చూపనున్నాయి. ధరల తగ్గింపు వల్ల వినియోగం పెరిగి, ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిస్తుంది. లాఫర్ కర్వ్ సిద్ధాంతం ప్రకారం, తగ్గిన పన్ను రేట్లు ఎక్కువ మందిని జీఎస్టీ వ్యవస్థలోకి తీసుకొస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సరళీకృత పన్ను విధానం, తగ్గిన రేట్లు వ్యాపార వ్యయాలను తగ్గిస్తాయి, దీనివల్ల ఈ రంగం బలోపేతమవుతుంది. అయితే పన్ను రేట్ల తగ్గింపు వల్ల ప్రభుత్వ ఆదాయంలో సుమారు 0.15% జీడీపీ నష్టం (500 బిలియన్ రూపాయలు) జరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, దీర్ఘకాలంలో వినియోగం, పన్ను వసూళ్ల పెరుగుదల ఈ నష్టాన్ని భర్తీ చేస్తుందని భావిస్తున్నారు.ఈ సంస్కరణలు దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. రెండు స్లాబ్‌ల విధానం ద్వారా వ్యాపారాలకు నియమ నిబంధనలు సరళమవుతాయి, పన్ను వివాదాలు తగ్గుతాయి. రోజువారీ వస్తువుల ధరల తగ్గింపు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. సెస్ రద్దు, రేట్ల సరళీకరణ ద్వారా దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది.

# ఆందోళనకు సిద్ధమవుతున్న ఉద్యోగ సంఘాలు..?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** పదవీ విరమణ జరిగి రెండేళ్లయినా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కూడా రావడం లేదు. పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదు.. చివరికి హెల్త్ స్కీమ్ కూడా సక్రమంగా అమలు చేయడం లేదంటున్నారు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు. తమవి గొంతెమ్మ కోరికలేం కాదంటున్నారు. హామీల అమలుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతోనే జంగ్ సైరన్ మోగించారు ప్రభుత్వ ఉద్యోగులు.తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఉద్యమ బాట పట్టాయి. హామీల అమలు కోసం కార్యాచరణ ప్రకటించాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిం చలేదని సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతిచ్చామని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కూడా తమ సమస్యలకు పరిష్కారం లభించడం లేదని ఉద్యోగులు వాపోయారు. పదవీ విరమణ చేసిన వారికి సర్దుబాటు బిల్లులు ఇవ్వకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పెన్షనర్లు. హెల్త్ స్కీమ్ కూడా సక్రమంగా అమలు కావడం లేదంటూ ఉద్యోగులు ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీలు వేస్తామని చెప్పి టైమ్ పాస్ చేస్తోందని మండిపడ్డారు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నేతలు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందంటు న్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో పాత పెన్షన్ సాధన సదస్సు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రలు చేపడతామని తెలిపారు. అక్టోబర్ 12న చలో హైదరాబాద్ నిర్వహిస్తామని ఉద్యోగుల జేఏసీ ప్రకటించింది. పెండింగ్‌లో ఉన్న 5 డీఏలు చెల్లించాలని, నెలకు 700 కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ అమలు, పీఆర్సీ అమలు, జీఓ 317 బాధితులకు న్యాయం చేయడంతో పాటు ఉద్యోగుల వేతన సమస్య పరిష్కారించాలం టూ తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ జంగ్ సైరన్ మోగించింది.ఇటు ఏపీ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించింది. 12వ వేతన సంఘం (పీఆర్సీ) కమిషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని, మధ్యంతర భృతి (ఐఆర్) తక్షణమే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న 3 డీఏల్లో 2 వెంటనే ఇవ్వాలని పలు ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వానికి విన్నవించారు. అదేవిధంగా 11వ పీఆర్సీ, డీఏ బకాయిలను కూడా చెల్లించాలని కోరారు. ఏ ఉద్యోగికి ఎంత బకాయి ఉందో పే-స్లిప్పుల్లో పేర్కొనాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆర్థికేతర, ఆర్థిక సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల ఆర్థికపరమైన అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని, ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని సీఎస్ ఉద్యోగ సంఘాలకు హామీ ఇచ్చారు. హామీల అమలు కోసం తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఉద్యమ బాట పడితే.. ఏపీ ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి వినతులతో సరిపెట్టారు.

## విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

### జిల్లాకు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తేవాలి. ఎమ్మెల్యే జిఎస్ఆర్

జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి మన జిల్లాకు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తేవాలని శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ సార్ విగ్రహం నుండి అంబేద్కర్ స్టేడియం వరకు ఏర్పాటు చేసిన క్రీడా దినోత్సవ రన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి జెండా ఊపి క్రీడా రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకుప్రాధాన్యతనిస్తూ క్రీడా యూనివర్సిటీతో పాటు జిల్లా కేంద్రాలలో క్రీడామైదానాలను ఏర్పాటు చేస్తూ క్రీడలకు ప్రాధాన్యత నిస్తుందని అన్నారు.ఎప్రభుత్వం విద్యాతో పాటు సమాంతరంగా క్రీడలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని తెలిపారు.క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో అన్ని జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ విగ్రహం నుండి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ క్రీడా మైదానం వరకు జాతీయ క్రీడా దినోత్సవ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, వివిధ శాఖల అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జెండా ఊపి రన్ ప్రారంభించి క్రీడా జ్యోతి తో రన్ ప్రారంభించారు. ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా,

శారీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన జీవనశైలికి క్రీడల ప్రాధాన్యతను ఈ సందర్భంగా ప్రముఖులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మీ, జిల్లా క్రీడల శాఖ అధికారి రఘు, అధికారులు, అనధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.బి



# డబుల్ ఇంజన్ లేకుంటేనే పట్టించుకోరా?

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా? అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా? ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలనుపీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు...గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు.కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమమెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాధించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదన లు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాఆలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్‌తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించ లేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడం లేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్య లూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలుసృష్టిస్తా మని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటా యింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట,గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండింగ్‌లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్, నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడం లేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వంఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్‌లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్‌టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్‌కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు.తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్..తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి. ఇక్కడ కాంగ్రెస్ ఉన్నా, రేపు బిజెపి వచ్చినా అభివృద్ధి జరగాలి.

# గ్రామీణ 'ఉపాధి'పై మోడీ సర్కార్ నిర్లక్ష్యం



## - నిధులు ఇవ్వకుండా మీనమేషాలు
## - జాప్యంపై స్టాండింగ్ కమిటీ ఆగ్రహం

న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలబింస్తున్న నిర్లక్ష్య ధోరణి మరోమారు తేటతెల్లమైంది. బడ్జెట్‌లో కేటాయించిన అరకొర నిధులను కూడా సకాలంలో మంజూరు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తోంది. దీంతో ఉపాధి కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు, సామగ్రి బిల్లులకు తీవ్ర జాప్యం జరుగుతోంది. దీనిపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కార్మికులకు వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు వెంటనే పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖకు సూచించింది. సామగ్రి కొనుగోలుకు సంబంధించి తాను అడిగిన ప్రశ్నకు మంత్రిత్వ శాఖ సమాధానం దాటవేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంతటి ముఖ్యమైన విషయాన్ని విస్మరించడమేమిటని నిలదీసింది. ఈ మేరకు కాంగ్రెస్ సభ్యులు సప్తగిరి ఉలాకా నేతృత్వంలోని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సోమవారం పార్లమెంటుకు నివేదిక సమర్పించింది. 2025-26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెటరీ కేటాయింపులపై కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం%%కార్మికులకు రూ.12,219.18 కోట్ల వేతనాలు పెండింగులో ఉన్నాయి. సామగ్రి కొనుగోలుకు సంబంధించి రూ.11,227.09 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుత బడ్జెట్‌లో బకాయిలు 27.26 శాతంగా ఉన్నాయి. అంటే కేటాయించిన నిధులలో నాలుగో వంతు నిధులను గత సంవత్సరపు బకాయిల చెల్లింపులకే ఖర్చు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు వాస్తవ బడ్జెట్ రూ.62,553.73 కోట్లు. బకాయిల చెల్లింపులో జాప్యం కారణంగా డిమాండ్‌కు అనుగుణంగా పథకాన్ని అమలు చేయడం కష్టమవుతుందని కమిటీ తెలిపింది. వేతనాలు, సామగ్రి కింద కేంద్ర ప్రభుత్వ వాటా నిధులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయాన్ని పటిష్టవంతం చేసుకోవాలని, బకాయిల చెల్లింపులో ఇకపై ఎలాంటి జాప్యం జరగకుండా సమర్ధవంతమైన చర్యలు చేపట్టాలని కమిటీ తన నివేదికలో సూచించింది.

# అమరావతిపైనే ఆశలు...



**విజయవాడ,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాత ఫార్ములాతోనే ఈసారి కూడా ముందుకు వెళుతున్నారు. 2014 ఎన్నికల్లో ఏ ఫార్ములాతో అయితే వెళ్లారో అదే ఫార్ములాను ఈసారి కూడా ఫాలో అవుతున్నారు. ముఖ్యంగా అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. 2027 నాటికల్లా పోలవరం ప్రాజెక్టు నుంచి నీరు అందిస్తామని చంద్రబాబు నాయుడు పదే పదే చెబుతున్నారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి. దీనికి మూడేళ్లు గడువు పెట్టారు. అంటే 2028వ సంవత్సరం నాటికి మొదటి దశ అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేసే లక్ష్యాన్నిఅధికారులకు నిర్దేశించారు. అమరావతి రాజధాని నిర్మాణం మొదటి దశ నిర్మాణ పనులు పూర్తయితే కొంత హైప్ వస్తుందని భావిస్తున్నారు. భారీభవనాలతో పాటు అక్కడ అధికారుల నివాసాలకు సంబంధించిన పనులు కూడా పూర్తవుతాయి. ఈ నిర్మాణాలు పూర్తయితే అమరావతి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంటుందన్న భావన అధికార పార్టీ నేతల్లో ఉంది. అయితే రాజధాని నిర్మాణ పనులకు సంబంధించి కాంట్రాక్టు పొందిన సంస్థలు భవన నిర్మాణ కార్మికులకుగా ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని ఉపయోగించడం కొంత విమర్శలకు దారి తీస్తుంది. ఇక్కడ జరుగుతున్న పనుల్లో ఏపీకి చెందిన భవన నిర్మాణ కార్మికులను వినియోగించుకోవాలన్న డిమాండ్ వినపడుతుంది. పోలవరం ప్రాజెక్టు పనులు కూడా ప్రస్తుతం ఎనభై శాతం పూర్తయ్యాయని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. 2027 నాటికిపనులు పూర్తి చేసి ఖరీఫ్ సీజన్ కు సాగు నీరు అందించగలిగితే చాలా వరకూ ప్రభుత్వం సక్సెస్ అయినట్లే. ముఖ్యంగా రైతులు ప్రయోజనం పొంది కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడే అవకాశముందని అంటున్నారు. నీటి పారుదల శాఖ అధికారులతో పాటు కాంట్రాక్టు సంస్థల యాజమాన్యాలకు కూడా హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో పనులు పూర్తి చేయడమే కాకుండా రైతులకు సాగు నీరు అందించడంతో పాటుగా కొన్ని ప్రాంతాలకు తాగు నీటి సౌకర్యం కూడా కల్పించాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు అధికారుల వెంట పడుతున్నారు. కానీ భారీ వర్షాలకు రెండు పనులకు ఆటంకంగా మారుతుందని అధికారులు చెబుతున్నారు. రాజధాని అమరావతిలో ఇంకా వర్షపు నీటిని తోడేందుకు మోటార్లను ముమ్మరంగా వినియోగిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ పోటెత్తుతున్న వరద పనులకు ఆటంకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో అనుకున్న లక్ష్యానికి పోలవరం, అమరావతి పనులు పూర్తవుతాయా? లేదా? అన్న సందేహం కొంత అధికార పార్టీ నేతల్లో కనిపిస్తుంది. జమిలి ఎన్నికలు వస్తే ముందుగానే ఎన్నికలు వస్తే ఇక పనులు అసంపూర్తిగా నిలిచిపోతాయేమోనన్న ఆందోళన వ్యక్తమవుతుంది. అందుకే చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో ఈ ఫార్ములా అనుకూలంగా పనిచేస్తుందా? లేదా? అన్నది కాలమే నిర్ణయిస్తుంది.


# రైతులకు ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ :** రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎస్ రామ కృష్ణా రావు, ఇతర కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ భారతి దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్యా రాకూడదని స్పష్టం చేశారు. లబ్దిదారులకు దగ్గరలోని రీచ్ ల నుండి ఉచిత ఇసుక ఇవ్వాలని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పకడ్బందీగా అమలు చేయాల్సిన బాద్యత జిల్లా కలెక్టర్లదేనని మంత్రి స్పష్టం చేశారు. భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని, సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65 లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జీపీవోలకు , జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేసి పరీక్ష సజావుగా నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పేదవానికి ఏ సమస్య రాకూడదు పేదవాని సొంతింటి కల నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మెస్త్రి ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమెంట్, ఇనుము విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏలాంటి సమస్య రాకుండా చూడాలని తెలిపారు. అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్దిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్దిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా కూడా ప్రతి చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను గుర్తించి లబ్దిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రెండు పడక గదుల ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన భోజనం, విద్య అందించేందుకు కృషి చేయాలని అన్నారు ఎంవిద్యార్థుల బాగోగులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్లు పరిశీలించాలని తెలిపారు.

# కొంప ముంచుతున్న డేటింగ్ యాప్స్..





**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ప్రస్తుతం డేటింగ్ యాప్‌లు ఎక్కువగా ఉంటున్నాయి. ఇందులో తెలియని వ్యక్తులతో డేటింగ్ చేస్తుంటారు. చివరకు ఇదే కొంపముంచుతుంది. తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎల్‌జీబీటీ డేటింగ్ యాప్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఓ 65ఏళ్ల వ్యక్తి ఓ యువకుడితో మాట్లాడా డు. మొదట్లో చాటింగ్ చేసుకునే వారు. ఆ తర్వాత ఓ హోటల్‌లో ఇద్దరు కలిశారు. వీరిద్దరూ కలిసి నగ్నంగా ఉన్న సమయంలో మరో ఇద్దరు వ్యక్తులు వీరి ఫొటోలు తీసి బెదిరించారు. 65 ఏళ్ల వ్యక్తి నుంచి డబ్బులు వసూలు చేశారు. ఎన్ని సార్లు ఇచ్చినా మళ్లీ అడగడంతో ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారుప్రస్తుతం హైదరాబాద్‌లో ఇలాంటి కేసులు పెరుగుతున్నాయి. ఇలాంటి డేటింగ్‌యాప్‌లో కలిసి మోసం చేస్తున్నారు. ఎక్కువగా స్వలింగసంపర్కుల మధ్య ఇలాంటివి జరుగుతున్నాయి. సాధారణంగా ఈ ఎల్‌జీబీటీ యాప్స్‌లో లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్‌జెండర్స్ ఉంటారు. ఇందులో ఎవరైతే ధనికులు ఉంటారో వారినే టార్గెట్ చేసి మోసం చేస్తున్నారు. వీరికి ఈయాప్స్ ద్వారాదగ్గర అయ్యి ముగ్గు లోకి దించుతున్నారు. ఆ తర్వాత వారిని హోటల్స్, ఫామ్ హౌస్‌లకు పిలిచి మత్తులోకి దించి నగ్న ఫొటోలు తీస్తున్నారు. ఇటీవల హైదరా బాద్‌కి చెందిన మరో డాక్టర్‌కు కూడా ఇలానే జరిగింది. ఒక యాప్‌లో పరిచయమైన వ్యక్తితో చాటింగ్ చేశాడు. ఆ తర్వాత ఆ వ్యక్తి పిలవగానే ఒక ఫామ్‌హౌస్‌కు వెళ్లాడు. అక్కడ ఇద్దరూ మద్యం తాగారు. మద్యం మత్తులో ఉన్నప్పుడు, ఆ వ్యక్తి డాక్టర్ నగ్న ఫోటోలు తీశాడు. ఈ విషయం తెలియని డాక్టర్ అక్కడి నుంచి తిరిగి వచ్చాడు. కానీ కొన్ని రోజుల తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ నగ్న ఫోటోలను వాట్సాప్‌లో పంపి, బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టారు. భయపడిన డాక్టర్ మోసగాళ్లు అడిగిన డబ్బులు ఇచ్చారు. ఇలాంటి కేసులు ఎక్కువగా రావడంతో పోలీసులు వీరిపై నిఘా పెట్టారు. డేటింగ్స్, ట్రాన్స్ వారిని గుర్తిస్తున్నారు. మోసం చేసేవారు ముందుగా ఎల్‌జీబీటీ యాప్స్‌లో సభ్యత్వం తీసుకుంటారు. ఆ తర్వాత పలుకుబడి,డబ్బులు ఉన్న వారిని టార్గెట్ చేస్తారు. వారితో ప్రేమగా మాట్లాడి, స్నేహం చేసి మెల్లిగా తమ ఉచ్చులోకి లాగుతారు. ఇలాంటి మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియా ఎక్కువ కావడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. తెలియని వ్యక్తులను కలిసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మత్తులోకి ఎక్కించి ఆ తర్వాత చీట్ చేస్తున్నారని తెలిపారు.

## ఎక్సైజ్ సీఐ,ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు..




**జమ్మికుంట,తెలంగాణ దిశ :** స్థానిక జమ్మికుంట గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జమ్మికుంట ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ, మాధవిలత, ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. దీనిని ఉద్దేశించి ఎక్సైజ్ సీఐ,మాట్లాడుతూ డ్రగ్స్ అనే మహమ్మారి యువత బానిసఅవుతే వారి జీవితం సర్వనాశనం అవుతుందని అంతేకాకుండా కన్న తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నిర్వీర్యం చేసిన వాళ్ళు అవుతారని డ్రగ్స్ అమ్మేటువంటి లేదా డ్రగ్స్ తీసుకునేటువంటి విద్యార్థిని విద్యార్థులు కావచ్చు ఇంకా ఎవరైనా మీకు తెలిసిన వారు ఉంటే ఎక్సైజ్ సీఐ, కు సమాచారం ఇవ్వవలసిందిగా పిల్లల్ని ఉద్దేశించి సీఐ మాధవి లత, తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వి.పెద్దన్న, మరియు ఎండి ఫయాజుద్దీన్, శైలజ, ప్రిన్సిపల్ కుమారస్వామి, అధ్యాపకులు రాగశ్రీ, అంజిబాబు, రమేష్,సాగర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

# విభజనతో పాటే కాశ్మీర్ చిచ్చు



## నాటి పాలకుల దృష్టి లోపం
## సమర్ధ నాయకత్వ లోపంతో సమస్యలు

న్యూఢిల్లీ, : బ్రిటిష్ పాలకలు దేశాన్ని విభజించడమే కాకుండా.. అనేక మెలికలు పెట్టి వెళ్లారు. అలాంటి దాంట్లో కాశ్మీర్ సమస్య ఒకటి. నేటికీ అది రావణకాష్టంగా మారడానికి కారణం వారి కుత్సిత రాజకీయ తంత్రమే. వెళుతూవెళుతూ సంస్థానాలను వారి స్వేచ్ఛకు వదిలేసి వెళ్లారు. ఇదే క్రమంలో భారత్ ఆశ్రయం పొంది భారత్‌లో విలీనం కావడానికి కాశ్మీర్ రాజు హరిసింగ్ చేసిన ప్రయత్నాల ను విభజిత పాక్ అడ్డుకుంది. కొంత భాగాన్ని ఆక్రమించడంతో దిక్కులేని స్థితిలో కాశ్మీర్ రాజు భారత్ ఆశ్రయం పొందాడు. అయితే ఆనాటి ప్రధాని నెహ్రూ తాత్సారం, ఉదాసీనత కారణంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య అలాగే ఉండిపోయింది. అలాగే 370 ఆర్టికల్‌తో కొత్తచిచ్చును కూడా నెహ్రూ రాజేశారు. తొలుత కశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉంటానని చేసి, పాకిస్థాన్‌తో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. కానీ వెంటనే తమతో మమేకం కాకపోవడంతో పాకిస్థాన్‌లోని ప్రభుత్వం ఆక్రమిత కశ్మీర్ భాగంలోని గిరిజనులను ఉసిగొలిపితే కశ్మీర్ రాజు హరిసింగ్.. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని శరణు కోరారు. తర్వాత కశ్మీర్ కూడా భారతదేశంలో భూభాగమైనా.. ఆక్రమిత కాశ్మీర్ సమస్యనేటికీ తెగడంలేదు. కాశ్మీర్ రాజు ఒప్పందం మేరకు కాశ్మీర్ యావత్తూ భారత్ భూభాగంగా ఉండాలి. కానీ పాక్ పాలకు తీరు, నాటి భారత్ పాలకుల ముందు చూపు లేకపోవడం కారణంగా నేటికి దానిని రావణ కాష్టంగా మార్చేశాయి. మిలిటెంట్ల చొరబాట్లు, పాక్ సైన్యం అకారణంగా కాల్పులు జరుపడం నిత్యకృత్యంగా మారింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. మత ఘర్షణల నివారణకే దేశ విభజన వందేండ్ల పోరాటం తర్వాత భారత్ 1947లో వలస పాలకుల నుంచి విముక్తి పొందింది. బ్రిటన్ పార్లమెంట్ స్థానంలో భారత స్వాతంత్ర్య చట్టం అమలులోకి వచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి బ్రిటీషువారి పాలన ముగుస్తుందని ఆ చట్టం నిర్దేశించింది. అలాగే దేశాన్ని రెండు సార్వభౌమ దేశాలైన ఐక్య భారత్, అధినివేశ పాకిస్థాన్‌గా విభజించాలని సూచించింది. రెండు దేశాలకు కేటాయించాల్సిన ప్రాంతాల పర్యవేక్షణకు బ్రిటీషు వారు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్‌ను రంగంలోకి దించారు. వృత్తిరీత్యా న్యాయాధికారి రాడ్‌క్లిఫ్‌ను సరిహద్దు కమిషన్‌కు ఛైర్మన్‌గా నియమించారు. ఒక దేశాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టే గీత గీయడానికి ఈ కమిషన్‌ను నియమించారు. ఢిల్లీ దేశ విభజన అనంతరం దాదాపు 1.5 కోట్ల మంది తమ నివాస ప్రదేశాలను వదిలి రాడ్‌క్లిఫ్ గీతకు అటూ ఇటూ ప్రయాణిం చారు. వారిలో కొందరు కాలినడకన, మరికొందరు రైళ్లలో, బస్సుల్లో రవాణా వసతి ఏది దొరికితే దానిలో గీత దాటారు. ఈసందర్భంగా జరిగిన మతోన్మాద మారణకాండలో దాదాపు పదిలక్షల మంది తమ ప్రాణాలు కోల్పోయారు. లక్షలకుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. వేల మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయి. దేశవిభజనతో ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి తరలివెళ్తున్న నిరాశ్రయులైన జనంతో ఢిల్లీ గుడారాల నగరంగా మారి పోయింది. ఇండ్లను, పుట్టి పెరిగిన ప్రాంతాలను వదిలి, మతకల్లోలాల్లో సర్వం పోగొట్టుకొని శరణార్థులుగా మారారు. పాకిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులదీ ఇదే పరిస్థితి. అదే సమయంలో ఢిల్లీ జనాభాలో.. వలస వచ్చిన ప్రజల సంఖ్య దాదాపు మూడోవంతు వరకు చేరుకున్న దంటే.. ఏ స్థాయిలో వలసలు జరిగాయో ఊహించుకోవచ్చు. నిట్టనిలువునా చీలిన పంజాబ్ లోనూ ఇదే పరిస్థితి. పలు కాలేజీలు వలస ప్రజల శిబిరాలుగా మారిపోయాయి. కనీస సౌకర్యాలు లేక, ఆహారం లేక జనం అలమటించిపోయారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ ఆహారం రోజుకు ఒక చపాతీకి తగ్గించారు. ఆకలితో అల్లాడి వేల మంది మరణించారు. ఇంతటి దారుణం తరవాత కూడా పాక్ భారత్‌తో యుద్ధం చేసి ఓడిపోయింది ఆనాడే ఆక్రమిత కాశ్మీర్ సంగతి తేల్చి వుంటే ఇవాళ ఈ గతి ఉండేది కాదని చరిత్రకారులు అంటారు.

## మాదకద్రవ్యాల వినియోగం ఆరోగ్యానికి నష్టం కలిగిస్తుంది: ఆర్జీ-3 జి.యం సుధాకర్ రావు



**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికి నష్టం కలిగిస్తుందని సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. జియం కార్యాల యంనందు అధికారులు, ఉద్యోగులుమాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ ను చేయడం జరిగింది. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికి, కుటుంబ సమైక్యతకు అపార నష్టం కలిగిస్తుందని యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యమైన జీవితాన్ని గడపాలని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కొనసాగాలని అన్నారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, రవికుమార్, అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్. వెంకటరమణ, ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాదరావు, ఐఇ డీజీయం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగధిపతి బి.సుదర్శనం, ఏరియా సర్వే అధికారి జనార్ధన రెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, పర్చేజ్ అధికారి ఇ.నా గేశ్వరరావు తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు ఆటల పోటీలు



**రామడుగు,తెలంగాణ దిశ :**రామడుగు మండలం గోపాలరావుపేట అంగన్వాడి పిల్లలకు నేషనల్ స్పోర్ట్స్ డే2025 సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ అంబటి వేణు కుమార్ ఆధ్వర్యంలోఆటలపోటీలు నిర్వహించారు. అందులో భాగంగా పిల్లలకు రన్ని ంగ్ రైస్ స్టోన్ రైస్ ఫ్రాగ్ రైస్ మొదలగు క్రీడలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్రీడల వల్ల పిల్లలకు నైపుణ్యత స్నేహ భావన గౌరవభావన పెంపొందుతుందని మండల విద్యాధికారి అంబాటి వేణు కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని గెలుపొ ందిన విద్యార్థులు రేణికుంట రియాన్స్ కొత్తూరు షైనీ చిన్నారి లాస్య ఎండి అంజల చీర్ల వినిమయి దేవాన్ష్ కళ్యాణ్ పురాణం చిన్ని మొదలగు వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో జలపతి సార్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీమతి వనిత కుమారి పిడి విఆర్ పాల్ రెడ్డి అంగన్వాడి టీచర్లు టీ విజయ టి పద్మజ ఎండి ఉసాయన డి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ కు సన్మానం

**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి విచ్చేసిన ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య ని మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలోసన్మానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన ఓదెల మల్లికార్జున స్వామి ఆలయానన్నీ మరింత అభివృద్ధి చేసి, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసి జిల్లాలోనే మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంక రాజు, సదా రెడ్డి, కనకయ్య, చంద్రమౌళి,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏకపక్ష నిర్ణయం

వ్యవసాయ భూములను వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పు చేసే నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ అసెస్మెంట్ యాక్ట్ (2006) రద్దుకు రాష్ట్ర మంత్రి మండలి ఏకపక్షంగా నిర్ణయించడం అభ్యంతరకరం. బుధవారం ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఓకే చేసింది కనుక ఈ ఊపులో తక్షణం నాలా చట్టం రద్దునకు ఆర్డినెన్స్ రావొచ్చు. లేదంటే త్వరలో అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో నేరుగా బిల్లు ప్రవేశపెట్టనూవచ్చు. నాలా చట్టం రద్దుపై అధికారుల స్థాయిలో భేటీలు తప్ప విస్తృతంగా చర్చించి అభిప్రాయాలు సేకరించలేదు. దీన్నిబట్టే నాలా చట్టం రద్దు ప్రక్రియను రహస్యంగా ఉంచాలన్నది టిడిపి కూటమి ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. భూములతో, సేద్యంతో ప్రత్యక్ష సంబంధం ఉన్న రైతులు, వ్యవసాయ కార్మికులకు మాట మాత్రం చెప్పకపోవడం పారదర్శకతకు పాతరేయడమే. ఇంత హడావుడి, గోప్యత ఎందుకో సులభంగానే గ్రహించవచ్చు. నాలా చట్టం రద్దు కార్పొరేట్లకు భూపందేరం కోసమే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగమేనని ప్రభుత్వం స్పష్టం చేసింది.

సాగు భూములను రియల్ ఎస్టేట్, పరిశ్రమలు, ఇతర వ్యవసాయేతర వ్యాపకాలకు విచ్చలవిడిగా మళ్లించకుండా నియంత్రించేందుకు ఉద్దేశించింది నాలా యాక్ట్. వ్యవసాయ భూములను సాగేతరాలకు మార్చుకోవాలంటే భూమి యజమానులు నాలా చట్టాన్ననుసరించి దరఖాస్తులు చేసుకోవాలి. అధికారులు పరిశీలించి కొంత పన్నులు వసూలు చేసి అనుమతులు మంజూరు చేస్తారు. కార్పొరేట్లకు భూమిలిచ్చేందుకు ప్రభుత్వానికి నాలా చట్టం అడ్డంకిగా తయారైందని సర్కార్ భావించినట్లుంది. నాలా పన్ను రూపంలో ఏడాదికి ప్రభుత్వానికి సుమారు రూ.300-350 కోట్ల ఆదాయం లభిస్తోంది. ఈ నిధులను స్థానిక సంస్థలకు బదిలీ చేయాలి. నాలా రూపంలో లభిస్తున్న ఆదాయాన్ని పోగొట్టుకోకుండా, స్థానిక సంస్థలకు అన్యాయం జరగకుండా చూస్తామని, అందుకు అవసరమైన చట్టాలు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఇంత రిస్క్ ఉన్నా నాలా చట్టం రద్దుకే ప్రభుత్వం సై అనడానికి 'స్వర్ణాంధ్ర విజన్ 2047' లక్ష్యమే హేతువు. ఇప్పటికే ఎకరా 99 పైసలకు 99 సంవత్సరాల లీజు ప్రాతిపదికన కారుచౌకగా వేలాది ఎకరాలను కార్పొరేట్లకు ప్రభుత్వం ధారాదత్తం చేస్తోంది.



అదానీ, ఇతరులకు వందల వేల ఎకరాలను ఉదారంగా రాసిచ్చేస్తోంది. అది చాలదన్నట్లు వాళ్లు ఎక్కడ కోరుకుంటే అక్కడ భూములిస్తామని బంపర్ ఆఫర్లు ఇస్తోంది. ఈ పూర్వరంగంలోనే నాలా చట్టం రద్దును చూడాలి. విభజన అనంతర ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రాష్ట్రంగా ఉంది. అత్యధిక ప్రజలకు సేద్యపు రంగమే జీవనాధారం. ఇక్కడే సాగు భూమి తగ్గుతోందని సామాజిక, ఆర్థిక సర్వే సహా పలు సర్కారీ నివేదికలు ఘోషిస్తున్నాయి. పంటలు సాగవుతున్న నికర భూమి 2008-09లో 168 లక్షల ఎకరాలు కాగా 2023-24లో 123 లక్షల ఎకరాలు. దశాబ్దంన్నరలో 45 లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. ఇదే సమయంలో ఆహార ధాన్యాల సాగు పది లక్షల ఎకరాల్లో తగ్గింది. ఆరున్నర లక్షల ఎకరాల వ్యవసాయ భూమి వ్యవసాయేతర అవసరాలకు మారిపోయింది. ఈ ధోరణి భూమి వినియోగానికి ప్రమాద ఘంటిక. వ్యవసాయ భూముల పరిరక్షణ ఆవశ్యకతను నొక్కిచెబుతోంది. నాలాచట్టం ఉన్నప్పుడే తక్కువ సమయంలోనే పెద్ద ఎత్తువ్యవసాయ భూములు వ్యవసాయేతరాలకు మారిపోయా యి. ఎలాంటి అనుమతులూ లేకుండా పట్టణాలు, నగరాలు, సెమి అర్బన్ శివార్లలో ని వ్యవసాయ భూముల్లో వెంచర్లు పడుతున్నాయి. ప్రణాళికాబద్ధంగా లేకపోవడంతో కొద్దిపాటి వర్షాలకు మునిగిపోతుం డటం చూస్తున్నాం. కొద్దిమేరకైనా వ్యవసాయ భూములను నాలా చట్టం కాపాడగా,అది రద్దయితే పరిస్థితి ఇంకెంత భయంకరంగా తయారవుతుందో ఊహించవచ్చు. నాలా చట్టం రద్దుకు ముందే రైతులు, వ్యవసాయ కార్మికులతో ప్రభుత్వం చర్చించాలి. వ్యవసాయ భూముల పరిరక్షణకు సమగ్ర చట్టం చేయాలి. భూమి వినియోగంపై పాలసీ తీసుకు రావాలి. ఆపని చేయకుండా నాలా చట్టాన్ని రద్దు చేస్తే రైతులకు, కూలీలకు, సేద్యానికి, ప్రజల ఆహారానికి భవిష్యత్‌లో జరిగే నష్టాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

# ఊరంతా చెత్త.. చెత్త

**మెదక్,తెలంగాణ దిశ :**అసలే వర్షాకాలం... ఆపై దోమలు ఈగలు ఎక్కువ.. నిరం తరం పరిశుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం తమ సొంత మ ంటూ అధికారులు నిత్యం చెబుతున్న మాట.. ఈ మాటను నిజం చేసేలా ప్రజలు జీవన మనుగడ తో ముందుకు సాగాలని చెబుతున్నప్పటికీ మల్లాపూర్ గ్రామంలో మాత్రం అపరిశుభ్రతకు కేరాఫ్ గా నిలుస్తుంది. ట్రా క్టర్ బాగు చేసేందుకు నిధులు లేక బాగు చే యలేకగ్రామంలో గత 15 రోజుల నుంచి చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయింది. స్పందించాల్సిన అధికార యంత్రం నెలకొన్న సమస్యను పరిష్కరించడంలో విఫలమైంది. నిధు లు లేవు.. డబ్బులు ఎన్ని బయట నుంచి తీ సుకువచ్చి బాగు చేస్తామంటూ పంచాయతీ కార్యదర్శి సైతం ఆవేదన వ్యక్తం చేసే రోజులు వచ్చేశాయి. ప్రజాపాలన అంటూ ప్రభుత్వం గంభీరమైన మాటలు చెబుతున్నప్పటికీ వాస్తవ రూపంలో గ్రామాల్లో తీవ్ర ఇబ్బందుల్లో నెట్టుకొస్తున్నాయని చెప్పడంలో కోయిలకొండ మండలం మల్లాపూర్ గ్రామంమే ఉదాహరణ. గత15 రోజుల నుంచి వర్షాలు కూడా అధికంగా ఉన్నాయి... ఆపైగా గ్రామంలో చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయింది. గత ప్ర భుత్వము ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ చేయాలని ట్రాక్టర్ తో పాటు గ్రామ పారిశుద్ధ్య కార్మికులను సైతం ఏర్పాటు చేసింది.ఈ ఫ్యాక్టరీ నిరంతరం జరగాలని ప్రతిరోజు ట్రా క్టర్ ద్వారా చెత్త సేకరణ జరగాలని ఆ విధా నం కొనసాగుతున్నప్పటికీ గ్రామపంచాయతీలకు నిధులు లేకపోవడంతో ట్రాక్టర్లకు జ్వ రం వస్తే చూపించే వారే దిక్కు లేకుండా పో యింది.అధికారులు సైతం చేతులెత్తేసి తా ము ఏం చేయలేమని చెప్పడం మరొక ప్రత్యేక విశేషం. ఉన్నత అధికారులు స్పందించి ప్రత్యేకంగా నిధులు సరఫరా చేయడంతో పాటు సమస్యను పరిష్కరించాలని మల్లాపూర్ గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు.. చుట్టూ ముట్టు తున్న సీజన్ వ్యాధులు..: అసలే వర్షాకాలం కావడంతో కంప చెట్ల తో పాటు ఎక్కడపడితే అక్కడ మురుగునీరు కూడా ఎక్కువగా నిలిచే అవకాశాలు ఉంటున్నాయి. ఎప్పటికప్పుడు డ్రైనేజీలతోపాటు చిత్త సేకరణ సేకరిస్తూ పరిశుభ్రతకు అడుగులు వేయించవలసిన అధికారులు తాము ఏమిచేయలేమంటూ చేతులు ఎత్తిస్తే ప్రజలు ఏమైపోయినా పర్వాలేదా అనే సాంకేతాన్ని సూచిస్తుంది.డెంగీ, మలేరియా, టైఫాయిడ్, తో పాటు వివిధ రోగాల బారిన ప్రజలు పడుతున్నప్పటికీ అధికారులు చెత్త సేకరణకు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా అధికార యంత్రం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ట్రాక్టర్ బాగు చేసేందుకు నిధులు లే వు. ఎన్ని డబ్బులు అన్ని బయటనుంచి తీసుకురావాలి. తీసుకువచ్చినప్పటికీ డ బ్బులు రావడం లేదు. గ్రామంలో ఎవరైనా ముందుకు వస్తే బాగు చేస్తామని చెప్పినప్పటికీ ఎవరు ముందుకు రావ డం లేదు. దీంతో గత 12 రోజులుగా చెత్త సేకరణ చేయడం లేదు. ఎంపీటీవో కి కూడా సమాచారం అందించాను.

# ప్రైవేట్‌కు 'ఎత్తిపోత'!..?

### సాగునీటి పథకాల అప్పగింతకు సర్కారు కసరత్తు
### రాష్ట్ర వ్యాప్తంగా 999 ప్రాజెక్టులు గుర్తింపు
### హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ అమలు

**శ్రీకాకుళం,తెలంగాణ దిశ :** రాష్ట్రంలోఅధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రైవేట్ జపం చేస్తోన్న టిడిపి కూటమి ప్రభుత్వం తాజాగా ఎత్తిపోతల పథకాలనూ ప్రైవేట్‌పరం చేసేందుకు సిద్ధమవుతోంది. పథకాల నిర్వహణను హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హమ్)లో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నీటిపారుదల అభివృద్ధి సంస్థ అధికారుల కు ఇప్పటికే సర్క్యులర్ జారీ చేసింది. జిల్లాలో మరమ్మతులకు గురైన ఎత్తిపోతల పథకాలు, కొత్తగా నిర్మించాల్సిన పథకాలపై నివేదిక రూపొందించాలని ఆదేశించింది. రిపేర్లకు, కొత్త పథకాల నిర్మాణాలకు ఎంతేసి మొత్తంలో నిధులు అవసరమవుతాయో నివేది కలు తయారు చేయాలని సూచించింది. దీంతో, ఆ మేరకు అధికా రులు కసరత్తు మొదలుపెట్టారు. ఎత్తిపోతల పథకాలను హమ్ మోడల్‌లో అప్పగించేందుకు ఈ నెల మొదటి వారంలో అమరావ తిలో జిల్లాల అధికారులతో వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాపులో ఆ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 999 ఎత్తిపోతల పథకా లను గుర్తిం చారు. ఇవి 8.13 లక్షల ఎకరాలకు సాగునీరందిస్తున్నా యి. ఎత్తిపోతల పథకాలకు ఎంతమేర నిధులు కావాలో నివేదికల ను పంపాలని ప్రభుత్వం సూచించడంతో అధికారులు వీటి తయారీలో నిమగమయ్యారు.



పథకాల నిర్వహణకు అవసరమైన నిధుల లెక్క తేలిన తర్వాత ప్రభుత్వం వీటికి టెండర్లను పిలవనుం దని సమా చారం. టెండర్లలో ఎంపికైన ప్రైవేట్ వ్యక్తులకు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కోసంహమ్ మోడల్‌లో పదేళ్లపాటు అప్పగిం చనున్నారు.వారికి లబ్ధి కూర్చే విధంగా దీని రూపకల్పన ఉంది. ముందుగానే 40 శాతం నిధులు ప్రైవేట్ వ్యక్తులకు చెల్లింపు!: పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి)లో కొన్ని అంశాలను సవరించి హమ్ విధానాన్ని రూపొందించినట్లు సమాచారం. పిపిపి బిల్డ్ ఆపరేట్ సిస్టమ్(బిఒటి) కంటే హమ్ మోడల్ ప్రైవేట్ వ్యక్తులకు రిస్క్ లేకపోవడంతోఈ విధానాన్ని ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వం అమలు చేయనుంది. హమ్‌మోడల్‌లో 40శాతంనిధుల ను ప్రభుత్వం ముందు గానే ప్రైవేట్ వ్యక్తులకు చెల్లించనుంది. పథకాల నిర్వహణలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తితే ప్రభుత్వం అదనంగా సాయం అందించనుంది. ఎత్తిపోతల పథకాలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించ డంతో అంతిమంగా దాని భారం రైతులపై పడనుందన్న చర్చనడుస్తో ంది. పంపుహౌస్‌ల నిర్మాణం, మోటర్లు, విద్యుత్తు బిల్లులకు అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు అవకాశం ఉండడంతో రైతుల నుంచి ఆ మేరకు డబ్బులు వసూలు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు అధికారులు చెప్తున్నారు. ఇప్పటికే సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీటిని పొందుతున్న రైతుల నుంచి ఎకరాకు పథకాలకూ ఎకరాకు ఎంత వసూలుచేస్తే బాగుంటుందన్నఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

# ఖజానాకు భారంగా తాయిలాలు

**విజయవాడ,తెలంగాణ దిశ:**ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాల పేరుమీద జరుగుతున్న తాయిలాల పంపకం ఖజానాకు పెనుభారంగా మారుతోంది. గతంలో వైసిపి, ప్రస్తుత కూటమి పోటీపడి మరీ అప్పుల మీద అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. నిజానికి అవసరంలో ఉన్న పేదలను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. కానీ దానకర్ణులు అనిపించుకోవడం కోసం సరైన రాబడి రాకుండానే ఇలా ప్రభుత్వాలు సంక్షేమ పథకాల కోసం అప్పుల మీద అప్పులు చేస్తూ వెల్ఫేర్ స్కీమ్ అమలు చేస్తున్న తీరు మేధావి వర్గాల్లో ఏపీ భవిష్యత్తుపై ఆందోళన పెంచుతోంది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2024 లో దిగిపోయేసరికి కేవలం సంక్షేమ పథకాలు కోసం ప్రతి ఏటా70వేలకోట్ల వరకూ ఖర్చుపెట్టినట్టు ఆయనే స్వయంగా చెప్పుకున్నారు. దీనికోసం వివిధ కార్పొరేషన్లలోని డబ్బులు సైతం వాడేసారని, ప్రభుత్వ ఆస్తులు తాకట్టుపెట్టి మరీ అప్పులు తెచ్చారని టిడిపి, జనసేన తీవ్రంగా ఆరోపించేవి. ఏపీలో అభివృద్ధి పూర్తిగా పడకేసింది అనేది వారి ప్రధాన విమర్శగా ఉండేది. అమ్మ ఒడి, నాడు -నేడు లాంటి పథకాల వల్ల చాలామందికి మేలు జరిగిన మాట వాస్తవమే అయినా మిగిలిన అనేక పథకాల వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది అనేది చాలామంది ఎనలిస్ట్ లు, ఆర్థిక వేత్తల అభిప్రాయం. అటు అమరావతి పక్కకు పోయి, మూడు రాజధానుల వ్యవహారం బెడిసి కొట్టి, పోలవరం ప్రాజెక్టు అతిగతీ లేని పరిస్థితుల్లో పడిపోవడం తో చివరికి సంక్షేమ పథకాలు సైతం జగన్ ప్రభుత్వాన్ని కాపాడలేకపోయాయి. అప్పట్లో రాష్ట్రం లోని రోడ్ల పరిస్థితులపై సామాన్యులు, ఆటో డ్రైవర్లు, వాహనదారులు తీవ్ర అసంతృప్తి వెళ్ళబుచ్చేవారు. విచిత్రంగా వీరిలో చాలామంది సంక్షేమ పథకాల లబ్ధి దారులే కావడం విశేషం. అంటే ప్రజలకు సంక్షేమంతో పాటుగా అభివృద్ధి, కనీస సౌకర్యాలు ముఖ్యమనేది చాలా స్పష్టంగా పాలకులకు తెలియజేసిన ఎన్నికల ఫలితాలు అవితెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ప్రో డెవలప్మెంట్ లీడర్గా చంద్రబాబు కు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉ ంది. ఎన్ని విమర్శలు వచ్చినా ఆర్థిక పరమైన సంస్కరణలకు ఏమాత్రం వెనుకాడే వ్యక్తి కాదని చంద్రబాబు నాయుడు పేరు తెచ్చుకున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుకు పట్టం కట్టడానికి ముఖ్యమైన కారణం ఇదే. 2024 ఎన్నికల్లోనూ ప్రజలు చంద్రబాబుపై రాష్ట్ర అభివృద్ధి అనే యాంగిల్ లోనే ప్రధానంగా ఓట్లు వేశారు. కేవలం సంక్షేమ పథకాలు కోసమే అయితే ఆ ఓటు జగన్ కే వేసి ఉండేవారన్న అభిప్రాయం చాలా మంది రాజకీయ నేతల నుండి వెలువడుతోంది. కానీ చంద్రబాబు మాత్రం సంక్షేమ పథకాలలో కూడా తన ముద్ర చూపే దిశగా ఒకదాని వెంట ఒకటి పథకాలు అమలుచేసుకుంటూ వెళ్తున్నారు. 2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే డెస్ప రేషన్ తో ఇచ్చిన హామీలపై అప్పట్లోనే మేధావివర్గాల నుంచి విమర్శలు వెలువడ్డాయి. ముఖ్యంగా 20లక్షల మంది యువకులకు నెల నెలా 3000 చొప్పున ఇస్తామన్న నిరుద్యోగ భృతి, 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు 1500 చొప్పున ఇస్తామన్న హామీ లపై అవెలా సాధ్యమన్న విమర్శలు బలంగా వచ్చాయి. దానికి తగ్గట్టే ఇటీవల రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు కూడా " మహిళలకు 1500 చొప్పున ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మేయాలంటూ " ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి చెప్పకనే చెప్పారు. ఎన్నడూ లేనట్టు మూడు లక్షల ఇరవై రెండు వేల కోట్లతో ప్రవేశ పెట్టిన 2025-26 ఏపీ బడ్జెట్లో కూడా వీటి పై స్పష్టత ఇవ్వలేదు. అయినప్పటికీ బడ్జెట్లో అధిక భాగం సంక్షేమ పథకాలకు కేటాయించారు. ఏపీ జీవనాడి అయిన పోలవరానికి బడ్జెట్ లో కేటాయించింది 6300 కోట్లు మాత్రమే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నామని చెబుతూనే ఆర్థిక మంత్రి రెవిన్యూ లోటు 33 వేల కోట్లు, ద్రవ్య లోటు దాదాపు 80000 కోట్లుగా పేర్కొన్నారు. సంక్షేమ పథకాల మాట ఎలా ఉన్నా ఏపీ ప్రభుత్వం నుంచి ప్రజలు కోరుకుంటున్నవి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం, రాజధాని కి ఒక రూపం రావడం. వీటితోపాటు గుంతలు లేని రోడ్లు,లోపాలు లేని విద్య వైద్య సౌకర్యాలు. ప్రస్తుతం ఒకరిపై ఒకరు పోటీపడి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు ప్రభుత్వం నుంచి కోరుకుంటున్న అంశాలకు అడ్డుకట్టుగా మారిపోయే ప్రమాదం లేకపోలేదని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఈ సంక్షేమ పథకాల హామీ లను మరింతగా పెంచే పనిలో కచ్చితంగా రాష్ట్రం లోని పార్టీలు పడతాయి. నిజం చెప్పాలంటే జగన్,చంద్రబాబు ఒక విధమైన పులి స్వారీ చేస్తున్నారనే చెప్పాలి. సవారీ చెయ్యలేరు.. అలాగని కిందకు దిగనూ లేరు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా

ఉచిత హామీలతో పరుగులు పెట్టడంపై అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా చర్చించి ఒక కీలక నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చేసిందని అభిప్రాయపడ్డారు సీనియర్ రాజకీయవేత్త, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్.

ఆయన ప్రస్తుతం జాతీయ పార్టీ బిజెపిలో సభ్యుడిగా ఉన్నారు. ఇలా అన్ని పార్టీలు ఉచితాలకు సంబంధించిన హామీలపై ఒక బ్రేకుల్లేని విధానంతో ముందుకు సాగడం భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థకు చేటు చేయడంతో పాటు పేదలను మరింత పేదలుగా మార్చేసే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ సమ్మయ్య

**కమాన్‌పూర్,తెలంగాణ దిశ :** పాలకుర్తి మండలంజీడి నగర్ మాజీ సర్పంచ్‌సుర సమ్మయ్య రోడ్డు పనులను ప్రారంభించారు.జీడి నగర్ గ్రామపంచాయతీ సాధారణ నిధుల నుండి 5 లక్షల రూపాయలు తో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుర్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పనులను పూర్వ ప్రగతి పనుల జాతర లోభాగంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు పొడుసు కొమరమ్మ ఎల్ల స్వామి పల్లెపు కనకయ్య పల్లెపు ఎల్లయ్య ముదంగుల కనకయ్య రాజు మహేందర్ సంపంగి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# సినిమా..

## ఆఫ్టర్ లాంగ్ టైం నయన్..

కోలీవుడ్ స్టార్ హీరోయిన్ నయనతార ఆఫ్టర్ లాంగ్ టైం తెలుగులో మెగా మూవీకి సైన్ చేసింది. మెగాస్టార్ చిరంజీవి 157 సినిమాలో చిరంజీవి సరసన నటిస్తుంది నయనతార. ఆల్రెడీ ఈ ఇద్దరు సైరా నరసింహారెడ్డి సినిమాలో కలిసి జత కట్టారు. ఆ తర్వాత మళ్లీ అనిల్ రావిపూడి సినిమాకు పనిచేస్తున్నారు. ఐతే పెళ్లి తర్వాత నయనతార చాలా సెలెక్టెడ్ గా సినిమాలు చేస్తుంది. ఇతర భాషల సినిమాలైతే మాక్సిమం కాదనేస్తుంది. కానీ చిరుతో సినిమా అది కూడా అనిల్ డైరెక్షన్ లో అనేసరికి ఆసక్తి చూపించింది. అనిల్ రావిపూడి సినిమా షూటింగ్ ఎంట్రీ తోనే నయనతార ఒక క్రేజీ వీడియోతో హాయ్ చెప్పింది. ఇక సినిమాలో ఆమె రోల్ కూడా క్రేజీగా ఉండబోతుందని తెలుస్తుంది. సినిమాలో చిరంజీవి పి.ఈ.టి మాస్టర్ గా కనిపిస్తాడట. నయన్ పాత్ర గురించి డీటైల్స్ బయటకు రాలేదు. ఐతే అనిల్ వర్కింగ్ స్టైల్ కి నయనతార ఫిదా అయ్యిందని టాక్. ఎందుకంటే అసలేమాత్రం మిస్ యూజ్ లేకుండా స్టార్ డేట్స్ ని వాడుతున్నాడట అనిల్ రావిపూడి. అందుకే నయనతారకి కూడా అతను బాగా నచ్చేశాడట. అనిల్ రావిపూడితో పనిచేసిన ఎవరైనా ఈ మాటే చెబుతారు. నయనతార తెలుగు సినిమా చేయాలనుకోవడమే షాకింగ్ థింగ్ అయితే.. సినిమా అనుకున్న విధంగా చక చకా కానివ్వడం చూసి ఆమె సర్ ప్రైజ్ అవుతుందట. స్టార్స్ ని డేట్స్ అడిగి.. దానికి ఒకటి రెండు రోజులు అదనంగా తీసుకునే డైరెక్టర్స్ ని చూశాం కానీ అనిల్ ఇచ్చిన స్టార్ డేట్స్ కి రెండు రోజుల ముందే షెడ్యూల్ పూర్తి చేస్తాడట. అందుకే అతని గురించి అందరు పాజిటివ్ గా చెప్పుకుంటున్నారు. నయనతార కూడా ఇంప్రెస్ అయ్యింది అంటే ఆమెను మళ్లీ మళ్లీ తన సినిమాల్లో తీసుకునే ఛాన్స్ ఉంటుంది.




## ప్రియాంక మోహన్‌కు కలిసిరాని సినిమాలు.. స్టార్ హీరోయిన్ అయ్యేదెప్పుడో..?

కొన్నిసార్లు అన్నీ అనుకున్నట్లు జరగవు.. హీరోయిన్ ప్రియాంక మోహన్ పరిస్థితి కూడా ఇదే! బెంగళూర్‌కు చెందిన ఈ మూడు పదుల భామ 2019లో మాతృభాష (కన్నడం)లో కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది. ఆ తరువాత టాలీవుడ్‌పై బ్యూటీ దృష్టి పడింది. అలా నాని గ్యాంగ్‌లీడర్ చిత్రంలో హీరోయిన్‌గా నటించింది. ఆ చిత్రం విజయంతో శ్రీకారం అనే చిత్రంలో నటించే అవకాశాన్ని దక్కించుకుంది. కానీ, ఈ మూవీ నిరాశ పరిచింది. అయినా ప్రియాంక మోహన్‌ను లక్కు వదలలేదు. వెంటనే శివకార్తికేయన్‌కు జంటగా డాక్టర్ అనే చిత్రంతో కోలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఆ చిత్రం హిట్ అవ్వడంతో అదే హీరోతో డాన్ అనే మరో చిత్రం చేసింది. అది సూపర్‌హిట్ అయ్యింది. ఆ తరువాతనే బ్రేక్ పడింది. సూర్యకు జంటగా నటించిన ఎదర్కుం తునిందవన్ చిత్రం నిరాశ పరచింది. ఆ తరువాత సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న ఈ అమ్మడికి తెలుగులో సరిపోదా శనివారం చిత్రం విజయం కాస్త ఊరటనిచ్చింది.

### ఉపయోగపడని ఓజీ

పవన్‌కల్యాణ్‌కు జంటగా ఓజీ చిత్రంలో నటించే అవకాశం రావడంతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ వస్తుందని తెగ సంబరపడిపోయిందనే చెప్పాలి. అయితే ఆ చిత్రం హిట్ అనిపించుకున్నా, ప్రియాంక మోహన్ కెరీర్‌కు ఏమాత్రం ఉపయోగపడలేదు. అంతే కాదు తెలుగులో ఇప్పటి వరకూ మరో అవకాశం రాలేదు. తమిళంలో జయంరవికి జంటగా నటించిన బ్రదర్ చిత్రం బోల్తా పడింది. ఆ తరువాత నిలవుక్కు ఎన్ మేల్ ఎన్నడీ కోపం చిత్రంలో గోల్డెన్ స్పారో అనే ప్రత్యేక పాటలో యాక్ట్ చేసింది. ఆ చిత్రం ఈమె కెరీర్‌కు ఉపయోగపడలేదు.

### ఈ సినిమాలపైనే ఆశలు

కాగా ప్రస్తుతం కెవిన్‌కు జంటగా ఒక చిత్రం, మేడ్ ఇన్ కొరియా అనే మరో చిత్రంలోనూ నటిస్తోంది. వీటిలో ఏదైనా హిట్ అయితేనే ప్రియాంకమోహన్‌కు మరిన్ని అవకాశాలు వస్తాయనే టాక్ స్ప్రెడ్ అవుతోంది.




## గ్లామరస్ లుక్ - మీనాక్షి చౌదరి



గ్లామరస్ లుక్‌లు ఆమెకు కొత్తకాదు కానీ, ఈసారి మాత్రం మీనాక్షి చౌదరి చూపిన అటిట్యూడ్ చూస్తే ఏవరికైనా వావ్ అనిపించకమానదు. బ్లాక్ షైనీ డ్రెస్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కాస్త బోల్డ్‌గా కనిపించిన మీనాక్షి స్టైలింగ్‌లోని ఫినిషింగ్, హేర్ డూ, మేకప్ అన్నీ కూడా పర్ఫెక్ట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్రెంచ్ మ్యూజిక్‌కి స్టయిలిష్‌గా పోజులిచ్చిన ఈ ఫోటోలు యువతను ఆకర్షిస్తున్నాయి. మెడ దగ్గర నుండి స్లీవ్‌కు లూప్ లా డిజైన్ చేసిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే, ఆమె కళ్ల లుక్స్. కెమెరాకి ఆమె ఇచ్చిన లుక్స్‌లో కనిపించిన కాన్ఫిడెన్స్, ఫెమినిన్ గ్రేస్ అన్నీ కలిసి ఫోటోషూట్‌ను లెవెల్ మీదకు తీసుకెళ్లాయి. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సినీ సెలబ్రిటీలు కూడా కామెంట్స్ చేస్తూ మీనాక్షికి ఫుల్ మార్కులు వేస్తున్నారు. కేవలం ఫోటోలు మాత్రమే కాదు, మీనాక్షి చౌదరి కెరీర్ కూడా ఇంప్రెసివ్‌గా కొనసాగుతోంది. మిస్ ఇండియా రన్నరప్‌గా గుర్తింపు పొందిన ఆమె, తన సినీ ప్రస్థానాన్ని 'ఇచట వాహనములు నిలుపరాదు' అనే చిత్రంతో ప్రారంభించారు. ఆ తరువాత 'ఖిలాడి', 'హిట్ 2', 'గుంటూరు కారం' వంటి సినిమాల్లో గ్లామరస్ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఆమెకి త్వరలో విడుదల కాబోయే సినిమాలు కూడా ఓ కీలకమైన మైలురాయిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ప్రభాస్‌తో ప్రశాంత్‌వర్మ మూవీ




జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్న రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే మారుతి దర్శకత్వంలో హార్రర్ కామెడీగా రూపొందుతోన్న రాజాసాబ్ త్వరలో విడుదలకు సిద్ధమవుతుతండగా, సందీప్ రెడ్డి వంగా స్పిరిట్, ప్రశాంత్ నీల్ సలార్ పార్ట్ 2, హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడికల్ వార్ డ్రామా ఫౌజీ, నాగ అశ్విన్ కల్కి పార్ట్2 సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికరమైన అప్డేట్ వినిపిస్తోంది. హనుమాన్ సినిమాతో దేశ వ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ తో ప్రభాస్ కొత్త సినిమా త్వరలోనే ప్రారంభం కానుందని తెలుస్తోంది. కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న ప్రశాంత్ వర్మ ఈ ప్రాజెక్ట్‌కు సంబంధిం చిన ప్రీ విజువలైజేషన్ పనులను పూర్తి చేశాడని ఇండస్ట్రీలో చర్చ సాగుతోంది. ప్రతి సీన్, ప్రతి క్యారెక్టర్, ప్రతి షాట్ ముందే డిజైన్ చేయబడి ఉన్నట్లు-సమాచారం.దీంతో షూటింగ్ ప్రారంభమైన తర్వాత కూడా ఈ ప్రణాళిక ప్రకారం సమర్థంగా పని చేయగలరని అంటున్నారు.ఈ సినిమాకు ప్రస్తుతం 'బ్రహ్మ రాక్షస్'అనే వర్కింగ్ -టైటిల్ వినిపిస్తోంది. అయితే, -టైటిల్ మారే అవకాశాలు కూడా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుతం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న 'హను-మాన్' సీక్వెల్ 'జై హను-మాన్' పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి.

## ఫ్రెష్ బ్రీజ్‌లా.. కృతి..

లేటెస్ట్ గా కృతిశెట్టి షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో ఫ్రెష్ బ్రీజ్‌లా కనిపిస్తున్నాయి. ప్యాషన్ ప్రపంచంలో తనదైన మార్క్ వేసుకుంటున్న కృతి, లైట్ బ్లూ కలర్ ట్రెడిషనల్ డ్రెస్‌లో సింప్లిసిటీకి సెన్సిబిలిటీని జోడించి, స్టన్నింగ్ లుక్స్‌తో ఫ్యాన్స్‌ని ఆకట్టుకుంటోంది. ఆమె వేసుకున్న బ్యూటిఫుల్ జ్యువెలరీ, క్లోజ్ అప్ కెప్చర్స్ లో ఎక్స్‌ప్రెషన్స్‌ను ఎలివేట్ చేస్తూ, ఆమె నేచురల్ గ్లో, క్యూట్ స్టైల్ కి మిలియన్ డాలర్ అటిట్యూడ్ జతయ్యింది. ఫోటోలలో కృతి ఒకసారి మాయాజాలంలా చూస్తే, ఇంకోసారి మనసుకు హత్తుకునేలా స్టైలిస్తూ చూపించింది. ట్రెడిషనల్ దుస్తుల్లోనూ ఎంతగా స్టైలిష్ గా కనిపించొచ్చో, ప్రూవ్ చేసింది. కళ్లలో ఉన్న ఎమోషన్, ముఖంలో కనిపించే ఫ్రెష్‌నెస్ ఆమె ఫొటోలకు స్పెషల్ ఫీల్ తీసుకొచ్చింది. జువెలరీ, మేకప్, హెయిర్ స్టైల్ అన్నింటిలోనూ ఒక సాఫ్ట్ టచ్ కనిపిస్తోంది. ఫోటో గ్రఫీ, స్టైలింగ్ పరంగా కూడా ఆమె టీమ్ హైలెట్ అయింది. కృతిశెట్టి కెరీర్ విషయానికి వస్తే, ఆమె 'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'శ్యామ్ సింగారాయ్', 'బంగార్రాజు', 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' లాంటి సినిమాల్లో నటించి, యూత్ ఆడియన్స్‌కు చేరువ అయింది. హిట్ ఆఫర్లతో పాటు, వరుసగా స్టార్ హీరోలతో కూడా అవకాశం అందుకుంటోంది. కానీ ఇటీవల వచ్చిన కొన్ని చిత్రాలు మిక్స్‌డ్ టాక్ రావడంతో,ఆమెకు హిట్ సినిమాఅవసరం అయినపరిస్థితి కనిపిస్తోం ది. ఇటీవలే మోడ్రన్ గ్లామర్ ఫోటోషూట్‌లు షేర్ చేస్తూ, యువతను, ఫ్యాషన్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది కృతి. రొటీన్ స్టైలింగ్‌కు భిన్నంగా, ట్రెడిషనల్ వేర్‌లో కూడా తనదైన మార్క్ చూపిస్తోంది. ఫ్యాన్స్ కామెంట్స్‌లో ఆమె న్యాచురల్ బ్యూటీని, నవ్వును ప్రత్యేకంగా మెచ్చుకుంటున్నారు. ఇక అప్‌కమింగ్ ప్రాజెక్ట్స్‌తో పాటు ఇలాంటి యునిక్ ఫొటోషూట్లతో కృతిశెట్టి తన మార్క్‌ను మరింత బలపర్చేందుకు ప్రయత్నిస్తోంది.



## డబుల్ ఫోర్స్ తో...



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్యనే తన 15 ఏళ్ల సినీ వసంతాలను పూర్తి చేసుకుంది. ఇన్నేళ్ల జర్నీలో సమంత ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ఇలా వచ్చి అలా కనుమరుగయ్యే హీరోయిన్స్ ఉన్న ఈ టైం లో ఏమాయ చేసావే సినిమాతో పరిచయమై తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంది అమ్మడు. కెరీర్ లో స్టార్ క్రేజ్ ని త్వరగానే అందుకుంది సమంత. తొలి సినిమా హిట్ ఆ తర్వాత రాజమౌళి దృష్టిలో పడి ఈగ ఛాన్స్ రావడం. అది కూడా సూపర్ హిట్ అవ్వడం మహేష్, ఎన్ టీ ఆర్ ఇలా స్టార్స్ తో నటించడంతో అమ్మడి రేంజ్ మరింత పెరిగింది. కెరీర్ లో కొంత బ్యాడ్ టైం.. తెలుగులో స్టార్ అయిన సమంత అటు తమిళ్ లో కూడా అదే రేంజ్ ఫాం కొనసాగించింది. అక్కడ కూడా స్టార్స్ తో కలిసి జత కట్టి సత్తా చాటింది సమంత. ఐతే ప్రతి హీరోయిన్ కి కెరీర్ లో కొంత బ్యాడ్ టైం నడుస్తుంది. ఆ టైం ని కూడా చాలా సమర్థవంతంగా ఫేస్ చేసింది సమంత. ఇక పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ లో ఇబ్బందులు ఆమెను మరింత వెనక్కి నెట్టాయి. మయోసైటిస్ వల్ల సమంత దాదాపు రెండేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేసిన సమంత ఆ తర్వాత మరో సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆఫ్టర్‌లాంగ్ టైం సమంత శుభం సినిమాలో క్యామియో రోల్ చేసింది. ఐతే అది కూడా తన సొంత ప్రొడక్షన్ లో సినిమా కాబట్టే ఆ మూవీలో నటించింది. సమంత ఎప్పుడు వెనకపడ్డా కూడా దానికి డబుల్ ఫోర్స్ తో మళ్లీ ముందుకొస్తుంది. సమంత లీడ్ రోల్ లో రక్త్ బ్రహ్మండ్.. ఈమధ్యనే సిటాడెల్ సీరీస్ తో బాలీవుడ్ ఆడియన్స్ ని అలరించిన సమంత. నెక్స్ట్ రాజ్ అండ్ డీకే చేస్తున్న 200 కోట్ల ప్రాజెక్ట్ లో నటిస్తుందని తెలుస్తుంది. రాజ్ అండ్ డీకే తో సమంత కాంబినేషన్ లో ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సీరీస్ లు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆ దర్శక ద్వయం నెక్స్ట్ రక్త్ బ్రహ్మండ్ అంటూ ఒక సీరీస్ ని చేస్తున్నారు. నెట్ ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ వెబ్ సీరీస్ 200 కోట్ల బడ్జెట్ తో భారీగా ఉండ బోతుందట. ఇందులో సమంత లీడ్ రోల్ లో నటిస్తుంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215